నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
సోమవారం 7 ఏప్రిల్ 2025 పేజీలు 8



# కమనీయం శ్రీ సీతారాముల కల్యాణం

**పూజలు నిర్వహించి అన్న సంతర్పణ నిర్వహించిన శిద్దా రాఘవరావు దంపతులు**

**సాయిబాబా మందిరంలో పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన శిద్దా దంపతులు**





ఒంగోలు, మేజర్‌న్యూస్: మాజీమంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీ పద్మావతి దంపతుల ఆధ్వర్యంలో ఒంగోలు లాయర్‌పేట సాయిబాబా మందిరంలో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా శ్రీసీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు వేడుకలో పాల్గొని స్వామి వారి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. సాయిబాబా ఆలయం ట్రస్ట్ సభ్యులు గంజాం విజయశివకుమార్, సుబ్బలక్ష్మి, సాయిబాబా, సాయి రాజ్, శ్రీధర్‌రెడ్డి, హరనాథ్‌రెడ్డి, మేడా జయరాం, చంద్రారెడ్డి, డా.ప్రసాదరావులు శిద్దా రాఘవరావు దంపతులకు స్వాగతం పలికారు. అనంతరం అన్నసంతర్పణ ప్రారంభించి భక్తులకు వడ్డించారు. సాయిబాబా మందిరంలో వేంచేసి ఉన్న గణపతి ఆలయం, షిర్డీ సాయిబాబా మందిరం, దత్తాత్రేయస్వామి, ద్వారక మాయి, ధుని, రాజరాజేశ్వరి అమ్మవారు, శిద్ద రాజరాజేశ్వర మరకత లింగం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు సదాశివయ్య అర్చక బృందం శిద్దా రాఘవరావు దంపతులతో కల్యాణ క్రతువు శాస్త్రోక్తంగా నిర్వహింపచేశారు. ఈ సందర్భంగా శిద్దా రాఘవరావు దంపతులు స్వామి, అమ్మవారికి పట్టు వస్త్రాలు, రజిత యజ్ఞోపవేతం, ప్రత్యేక ముత్యాల తలంబ్రాలు, పూలు, పండ్లు, లక్ష్మణస్వామి, రామభక్త హనుమాన్‌స్వామి వారికి నూతన వస్త్రాలు సమర్పించారు. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాలు, శ్రీరామ జపం, భక్తుల సందడి నడుమ జగదభి రాముని కల్యాణం కనులపండువగా నిర్వహించారు. శిద్దా రాఘవరావు దంపతులు సీతారామ స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు భక్తిశ్రద్ధలతో సమర్పించడంతో శ్రీ రామనామ జపంతో కల్యాణ వేదిక మార్మోగింది. కల్యాణ మహోత్సవం వీక్షించేందుకు పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. సీతారామ కల్యాణ శోభతో సాయిబాబా మందిరంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం ఆలయ ట్రస్ట్ సభ్యులు, వేదపండితులు శిద్దా రాఘవరావు దంపతులకు స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు, వేద ఆశీర్వదాలు అందచేసారు. సీతారామ కల్యాణం సందర్భంగా శిద్దా రాఘవరావు దంపతులు భారీ అన్నదానం నిర్వహించారు. కల్యాణానికి విచ్చేసిన భక్తులందరికి కల్యాణ తలంబ్రాలు, తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా వెంకట ప్రసాద్, శిద్దా శ్రీనివాసరావు, పవన్, ఏ.గిరిబాబు, శిద్దా సాయి బాబు, చీమకుర్తి కోటి లింగం దంపతులు తదితరులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**పి-4తో పేదరికం నిర్మూలన**

**మౌలిక సదుపాయాల కల్పనకు రూ.15 కోట్లు**

**లోకేష్ స్ఫూర్తితో దర్శిని అభివృద్ధి చేస్తా: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**

# టిడిపి ప్రభుత్వంతోనే పల్లె ప్రగతి

దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం ప్రభుత్వంతోనే పల్లె ప్రగతి సాధ్యం అని, లోకేష్ స్ఫూర్తితో దర్శి నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడిపిస్తామని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని లంకోజనపల్లిలో ఆదివారం ఆంజనేయస్వామి తిరుణాల సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ వ్యవసాయ ఆధారిత పల్లెలు కూటమి ప్రభుత్వంలో ప్రగతి పథం వైపు పరుగులు తీస్తున్నాయన్నారు. అందులో భాగంగానే గ్రామాలలో రోడ్లు, డ్రైన్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు 15 కోట్ల నిధులతో అభివృద్ధి 10 నెలల కాలంలో చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో లంకోజనపల్లి నాయకులు, జనసేన నాయకులు, దర్శి మండలంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు దారం సుబ్బారావు, సానే సుబ్బయ్య, చిన్న, యూనిట్ ఇంచార్జ్‌లు, బూత్ ఇంచార్జిలు మహిళలు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.









## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**ఒంగోలులో పార్టీ జెండా ఆవిష్కరణ**

**కళ్యాణ్‌చక్రవర్తి అధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ**

## శ్రీ సీతారాముల జీవితచరిత్ర అందరికీ ఆదర్శం: ఎస్పీ


ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో వేంచేసియున్న శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎస్పీ ఏఆర్ దామోదర్ దంపతులు పాల్గొని స్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పించి, వేద మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాలతో కమనీయంగా జరిపించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది, ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ పవిత్రమైన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సీతారాముల కళ్యాణం కేవలం ఒక వివాహ వేడుక మాత్రమే కాదని, ధర్మం, న్యాయం, ప్రేమ, కర్తవ్య నిర్వహణ వంటి గొప్ప ఆదర్శాలకు ప్రతీకని తెలిపారు. అనంతరం ఎస్పీ దంపతుల చేతులమీదుగా భక్తులకు, ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు, సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్ కుమార్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఐటి కోర్ సిఐ సూర్య నారాయణ, ఒంగోలు తాలూకా సిఐ అజయ్‌కుమార్, ఒంగోలు టు టౌన్ సిఐ శ్రీనివాసరావు, ఆర్‌ఐలు సీతారామిరెడ్డి, రమణారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు యం.రమణదీక్షితులు, ఎం.దక్షణామూర్తి, శ్రీ సీతారామచంద్ర స్వామి భక్తజన సేవా సమితి సభ్యులు, పోలీస్ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.





## శ్రీరామనవమి వేడుకలో ఎమ్మెల్యే మాలకొండయ్య దంపతులు

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల రూరల్ నియోజకవర్గంలో శ్రీరామనవమి వేడుకలు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. చలువ పందిళ్ళ కింద, వేద మంత్రోచ్ఛరణ నడుమ సీతారాముల కళ్యాణం కనుల పండుగగా జరిగింది. ఎమ్మెల్యే మాలకొండయ్య దంపతులు కొత్తపేటలోని శ్రీనివాసపురం వద్ద శ్రీ కోదండ రామాలయంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## చలివేంద్రం ప్రారంభం



**నిజాంపట్నం, మేజర్‌న్యూస్:** పదిమందికి మంచి చేసే కార్యక్రమం శ్రీరామనవమి రోజున జరుపుకోవటం ఆనందదాయకమని ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరినాథ్ బాబు అన్నారు. నిజాం పట్నం ఎక్సె మిలటరీ కాలనీ ఎదు రుగా ఉన్న మోపిదేవి ఫీల్లింగ్ స్టేషన్ ఇండియన్ ఆయిల్ బంక్ ప్రాంగణంలో నిర్వాహ కులు ఒడుగు బాల రాజు, కారుమంచి రవ ఆధ్వర్య ంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని హరి నాథ్ బాబు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా గ్రామ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలుపుతూ వేసవికాలం దృష్టిలో పెట్టుకుని బంక్ కు వచ్చే వాహనాదారులు, పాదాచార్యులకు త్రాగునీరు అందు బాటులో ఉండేందుకు ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగప డుతుందన్నారు. ఈ సందర్భంగా బాలరాజును, రవిని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కట్టా పోలే రమ్మ, మండల వైస్ ఎంపీపీ ఉన్నవ వెంకటేశ్వర్లు (చంటి), బోటు యూని యన్ అధ్యక్షులు మోపిదేవి శ్రీనివాసరావు, ఎంపీటీసీ నాజర్ ఖాన్, కన్నా భూశంకర్, నాయుడు వెంకటేశ్వరరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు షాక్‌తో వ్యక్తి మృతి




**నిజాంపట్నం, మేజర్‌న్యూస్:** రొయ్యల చెరువు దగ్గర రిపేరులో ఉన్న ఫ్యాన్ బాగు చేసేందుకు ఫ్యాన్ దగ్గరకు వెళ్ళగా ప్రమాదవశాత్తో కరెంట్ షాక్ కు గురై వ్యక్తి మృతి చెందిన సంఘ టన నిజాంపట్నం మండలం పామర్తి గ్రామంలో ఆదివారం జరిగింది. నిజాం పట్నం ఎస్సై కందుల తిరుపతిరావు తెలిపిన వివరాల ప్రకారం నిజాంపట్నం మండలంలోని పామర్తి గ్రామంలో కర్లపాలెం మండ లం పెద్ద పురుగు వారి పాలెం చెందిన అక్కల కృష్ణారెడ్డి కి పామర్తిలో రొయ్య ల చెరువు ఉంది ఆ చెరువు దగ్గర రిపేర్‌లో ఉన్న ఫ్యానును పరిశీలించేందుకు వెళ్లాడు ప్రమాదవశాత్తు కరెంట్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు విషయం తెలుసుకున్న నిజాంపట్నం ఎస్సై తిరుపతి రావు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం




**భట్టిప్రోలు, మేజర్‌న్యూస్:** శ్రీ రామనవమి వేడుకలను ఆదివారం భట్టిప్రోలు మండల వ్యాప్తంగా అత్యంత వైభవంగా నిర్వహిం చారు.ఈ సందర్భ ంగా ఆయా గ్రామాల్లో శ్రీ సీతారాముల ఆల యాలు,పలు అంజనేయస్వామి వార్ల ఆలయాల వద్ద భక్తులు వేదమం త్రాలతో సీతారాముల కళ్యాణంను వేడుకగా జరుపుకు న్నారు.మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని దక్షిణ వీధి కాపు సంఘము రామ మందిరం వద్ద జవ్వాది రత్తయ్య-ధనలక్ష్మి దంపతులు, సంకటివారి వీధిలో కొలువై యున్న సీతారాముల వారి కల్యా ణ మహోత్సవం ను యర్రంశెట్టి న్నాగయ్య-మంగమ్మ,పోతాబత్తుని వెంకటరమణారావు-సుజాత,పోతా బత్తుని ధనుంజయరావు-నాగలక్ష్మి దంపతులు స్వామివారి కల్యాణంలో పాల్గొని వేదమంత్రాల నడుమ కళ్యాణ పూజలను నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజే శారు.ఈ కార్యక్రమంలో కుంచే శంకరరావు,జవ్వాది కోటయ్య, దాసరి నాంచారయ్య, జొన్నకూటి వెంకటేశ్వరరావు, బండారు శ్రీనివా సరావు,కోన సత్యనారా యణలతో పాటుగా విశేషం గా భక్తులు పాల్గొన్నారు.

## పాండురంగస్వామి గుడిలో శ్రీరామనవమి వేడుకలు




**బాపట్ల టౌన్, మేజర్ న్యూస్:** బాపట్ల పట్టణం చీలు రోడ్డులో వేంచేసి ఉన్న రుక్మిణి సమేత పాండురంగ స్వామి వారి దేవాలయ ప్రాంగణములో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం నిర్వహించడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు అనంతరం నైవేద్యం నీరాజన మంత్రపుష్పాలు విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని ఆలయ అర్చకులు రొంపిచర్ల కేశవాచార్యులు తెలియజేశారు.

## మహిళా భక్తులకు పూజా సామగ్రి అందించిన రజని



**బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:** బాపట్ల పట్టణం రథం బజార్ భావన్నారాయణ స్వామి గుడి ముందర ఏర్పాటు చేసిన శ్రీ సీతారామస్వామి కళ్యాణ మహో త్సవం మందిరంలో బండ్రెడ్డి రజని భక్తులకు పూల బుట్టలు, పండు తాంబూలం అందించారు.

# సైనిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలో తాండ్ర



**బాపట్ల మేజర్‌న్యూస్:** పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లి గూడెంలో శనివారం రాత్రి జరిగిన ప్రముఖ టి బి ఆర్ సైనిక్ స్కూల్ 19 వ వార్షికోత్సవ వేడుకలలో తాడేపల్లి గూడెం శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాసరావు, ఆర్మీ ఉన్నతాధికారి లెఫ్టినెంట్ జనరల్ కృష్ణా రావు, రిటైర్డ్ డి ఐ జి రవికుమార్ లతో కలిసి పాల్గొని టి బి ఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ టి భోగేశ్వర రావుకి, వారి సిబ్బం దికి, స్టూడెంట్స్ కు 19 వ వార్షికోత్సవ శుభా కాంక్షలు తెలియజేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు. సీనియర్ మాజీ సైనికులు టి బి ఆర్ సైనిక్ స్కూల్ చైర్మన్ టి భోగేశ్వరరావు ఆహ్వానం మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సూరెడ్డి శివకుమార్, ట్రెజరర్ ఉమా మహేశ్వరరావు లతో కలిసి కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షు లు తాంద్ర సాంబశివరావు మాట్లాడుతూ, తన సీనియారిటీ, సిన్సియారిటి లతో పాటు క్రమశిక్షణ కు మారు పేరుగా సైనిక్ స్కూల్ నడు పుతూ ఎంతో మంది విద్యార్థులను దేశ సేవకై తయారు చేస్తున్న భోగేశ్వర రావు అభినందనీయులు అని తెలి యజేశారు. కార్యక్రమంలో తాడేపల్లి గూడెం కు చెం దిన వివిధ పార్టీల నాయకులు, ఈస్ట్ డివిజన్ కో ఆర్డినే టర్, వైస్ ప్రెసిడెంట్ శివ నాగేశ్వర రావు, బాపట్ల అసోసి యేషన్ సెక్రటరీ షేక్ కరిముల్లా, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, మొలకలపల్లి వెంకటేశ్వర రావు, సి హ్ కృష్ణారావు, రుక్మదర రావు, మాజీ సైనికులు పాల్గొన్నారు.

# నాదెండ్ల జన్మదిన వేడుకలను నిర్వహించిన విన్నకోట



**బాపట్ల, మేజర్‌న్యూస్:** రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించడం మహదానందంగా ఉందని జనసేన నాయకుడు విన్నకోట సురేష్ అన్నారు. ఆదివారం మంత్రి నాదెండ్ల మనోహర్ పుట్టిన రోజు సందర్భంగా బాపట్ల మండలం లోని వెదుళ్ళపల్లి బధిరుల పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు అన్నదానం చేశారు. తొలుత గుంటూరు మానవతా సేవాసమితి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం అనంతరం ముత్తాయిపాలెం గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా భారీ కేక్ ను బదిరుల పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో కేక్ కటింగ్ నిర్వహించారు. విద్యార్థులతో కలిసి శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విన్నకోట మాట్లాడుతూ జనసేన నాయకులు మంత్రి నాదెండ్ల మనోహర్ వంటి నాయకులను ఆదర్శంగా తీసుకుని నేటి యువత రాజకీయాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, కర్లపాలెం మండల అధ్యక్షుడు గోట్టిపాటి శ్రీకృష్ణ, కారుమూరి అంజనేష్, పసుపులేటి మహేష్, కామిశెట్టి సాయిబాబు, కోకి రాజశేఖర్ రెడ్డి, పడమటి ధర్మారావు, చిలకల సురేంద్ర, గరిగంటి శ్రీనివాసరావు, మడసాని బాలాజీ, సాయిన రాంబాబు, విష్ణుమొలకల చంద్రమోహన్, దాసరి వినోద్, పడమటి ధర్మారావు, సంగీత యేసోబు, దండుప్రోలు కిషోర్, బధిరుల పాఠశాల ప్రిన్సిపాల్ రజియా పాల్గొన్నారు.

# ప్రమాదంలో పేదల ఆరోగ్యం: అతిక్ షేక్



**రేపల్లె, మేజర్‌న్యూస్:** ఏపీలో పేదల ఆరోగ్యం ప్రమాదంలో పడిందని ఆరోగ్యశ్రీ నిలిపివేతకు ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యం నిర్ణయించాయని రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ డాక్టర్స్ వింగ్ అధ్యక్షులు డాక్టర్ అతిక్ షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం నుంచి భారీ స్థాయిలో బకాయిలు పేరుకుపోవడం అందుకు కారణం అన్నారు. దాదాపు 3500 కోట్ల రూపాయలు నెట్వర్క్ హాస్పిటల్స్‌కు చెల్లించాల్సి ఉందని ఈ చెల్లింపులు నిలిచిపోవడంతో హాస్పిటల్స్ నిర్వహణ కష్టంగా మారుతుందని యాజమాన్యాలు చెబుతున్నాయన్నారు. పెండింగ్ బిల్స్ చెల్లించకపోతే ఏప్రిల్ 7 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తామని ప్రైవేట్ హాస్పిటల్స్ సంఘ ప్రతినిధులు తెలిపార న్నారు. పెండింగ్లో ఉన్న బకాయిలు వెంటనే చెల్లించి మరల ఆరోగ్యశ్రీ సేవలను ఆపకుండా చూడాలని డాక్టర్ అతిక్ షేక్ కోరారు.



## బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**బాపట్ల, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా కేంద్రమైన బాపట్ల లోని పార్టీ కార్యాల యంలో నూతనంగా ఎన్నిక కాబడిన జిల్లా అధ్యక్షులు కొండముది బంగారు బాబు అధ్య క్షతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండముది బం గారు బాబు మాట్లాడుతూ మేధావులు యోధులు బలిదానాలతో నిర్మితమైనటువంటి భారతీయ జనతా పార్టీలో పని చేయడానికి కేవలం రాజకీయ ఉత్సాహమే కాకుండా గుండెలనిండా దేశభక్తి ఉంటే మాత్రమే సాధ్యమవుతుందని కార్య కర్తలకు ప్రాధాన్యతను ఇచ్చే ఏకైక పార్టీ భారతీ య జనతా పార్టీ అని రాబోవు రోజుల్లో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చే దిశగా ప్రయత్నిస్తుందని, బాపట్ల జిల్లాలో కూడా భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశిస్తున్నామని అన్నారు. యార్లగడ్డ లక్ష్మీనారాయణ, బాబు నాగేంద్ర, స్థాపనా దివాస్ జిల్లా కన్వీనర్ సుగ్గున గణేష్ బాబు, విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు, తమ్మన శ్రీనివాసరావు, కొట్రా వెంకట రామకృష్ణ, మోర్ల కృష్ణ ప్రసాద్ మండల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అకాల వర్షం కారణంగా తడిసిన మొక్కజొన్న



కొల్లూరు, మేజర్‌న్యూస్: మండలంలో శని వారం మధ్యాహ్నం అకాల వర్షం కారణంగా మండల పరిధిలోని లంక గ్రామాలైన జువ్వల పాలెం, తడికలపూడి, తిప్పల కట్ట, కిష్కిం దపాలెం తదితర గ్రామాల్లో మెట్ట పొలాల్లో మొక్కజొన్నలు విరిసి పొలాల్లో అర్ధాపట్టాలపై మొక్కజొన్నలు రైతుల ఆరబెట్టుకుంటున్నారు. అకస్మాత్తుగా కురిసిన వర్షం కారణంగా మొక్కజొన్నలు తడిసిపోయారన్నారు.

## మహిళల భద్రతకు శక్తి యాప్



**బాపట్ల, మేజర్‌న్యూస్:** శ్రీ రామనవమి సంద ర్భంగా రథం బజార్లో ఏర్పాటు చేసిన శ్రీ సీతా రామ స్వామి కళ్యాణ మహోత్సవ మండపం దగ్గర మహిళా భక్తులపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ వచ్చిన ప్రతి ఒక్క మహిళా భక్తురాల చరవాణి లో శక్తి యాప్ ఇముడింప చేశారు. బాపట్ల పోలీస్ సిబ్బంది. బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా శక్తి యాప్ టీం ప్రతి ఒక్క మహిళ భద్రతకు రామబాణం లాంటిది శక్తి యాప్ అంటూ శక్తి యాప్ ఉపయోగాలను వివరిస్తూ వారి చరవాణిలో యాప్‌ను ఇన్స్టాల్ చేపిస్తున్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు



**అద్దంకి, మేజర్‌న్యూస్:** శ్రీరామనవమి వేడుకలు ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగాయి. సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం వద్ద జరిగిన ఈ వేడుకల్లో నెల్లూరు డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు రాధా దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆలయ సహాయ కమిషనర్ తిమ్మా నాయుడు, వేద పండితులు వంగల హరిశంకరావదాని నేతృత్వంలో ఆలయం వెలుపల ఉన్న మండపం వద్దకు చేర్చారు. సీతారాముల వారి కళ్యాణాన్ని కన్నుల పండువగా జరిపించారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు వడపప్పు, పానకం ప్రసాదంగా అందజేశారు.


# బాపూజీకాలనీలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం

## స్వామివార్లకు పట్టు వస్త్రాలు సమర్పించిన నాదెళ్ల సుబ్రమణ్యం దంపతులు




మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని బాపూజీ కాలనీలో ప్రముఖ పారిశ్రామికవేత్త నాదేళ్ల సుబ్రమణ్యం దంపతుల ఆధ్వర్యంలో నిర్మితమైన శ్రీ సీతారాముల స్వామివారి ఆలయంలో నేటి రాత్రి స్వామివారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ పూజ కార్యక్రమంలో ఎన్ఎస్ అగ్రికల్చర్ కళాశాల చైర్మన్ నాదేళ్ల చంద్ర మౌళి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ కుటుంబ సభ్యులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కళ్యానాన్ని తిలకించేందుకు బాపూజీ కాలనీలోని హరిజనులు, పట్టణంలోని పలువురు ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రా మికవేత్త నాదెళ్ల సుబ్రహ్మణ్యం కాలనీవాసులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి సేవా సంఘం కమిటీ సెక్రెటరీ గోపాలుని హరిహరరావు, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సెక్రెటరీ ఊటుకూరి రామక్రిష్ణ పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు




నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలం లోని వివిద గ్రామాల్లోని రామాలయాల్లో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చదలవాడలోని ప్రసిద్ది గాంచిన శ్రీరఘునాయక దేవస్దానంలో ఇఓ దొంతా అనిల్ ఆద్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు ప్రారంబిం చారు. ఉప్పుగుండూరులో కమ్మవారి శ్రీరామ మందిరంలో దేవస్దానం కమిటి ఆద్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్బంగా మాగులూరి రవికిరణ్, ఆమని, భూపతి వెంకట నాగతేజ, లిఖిత, గుమ్మడి కిషోర్ బాబు, వనిత, ముక్కామల సుజిత్ కుమార్, రమ్యప్రియ, జాష్టి రాజేష్ బాబు, ఆవని, బత్తుల ఆనందరావు, తిరపతమ్మ తదితర దంపతులచే వేదపండితులు శ్రీనివాసా చార్యులు, శ్రీపాధులు అత్యంత వైభవంగా సీతా రాముల కళ్యాణం నిర్వహించారు.

**ఓబన్నపాలెం గ్రామంలో...**

మండల పరిధిలోని ఓబన్నపాలెం గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్బంగా రాముల వారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా గ్రామ ప్రజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్ పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్కింటి శ్రీనివాసరావు, దివి పున్నారావు, కొనిజెటి ధనుష్, సాయి చరణ్, పెద్ద సంఖ్యల గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పోరాట ఫలితమే ఉపాధిహామీ పథకం




దర్శి, మేజర్‌న్యూస్. వ్యవసాయ కార్మికులు చేసిన పోరాటాల ఫలితంగ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం చట్టం అమలులోకి వచ్చిందనివ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ అన్నారు. ఆదివారము దర్శి పట్నంలోని సవటపాలెం రోడ్డు ఏపీటిఎఫ్ కార్యాలయంలో బికేఎంయు జిల్లా అధ్యక్షులు సయ్యద్ మౌలాలిఅధ్యక్షతన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శేఖర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలు, పేద ప్రజలందరూ వ్యవసాయ రంగంపై ఆధారపడి దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారన్నారు. గ్రామీణ పేదలకు మౌలిక వసతులు కల్పించడంలో పాలక ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆయన పేర్కొన్నారు. 2005 సంవత్సరంలో ప్రారంభమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామీణ వ్యవసాయ కూలీలకు, పేదలకు సంవత్స రానికి కనీసం100 రోజులు పని కల్పించి వలసలను నివారించాలని ఉద్దేశ్యంతో పథకాలన్నీ ప్రారంభిస్తే పాలకులు నిర్లక్ష్యం చేస్తూ తగిన నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రావు మాట్లాడుతూ జాబ్ కార్డు కలిగిన ప్రతికుటుంబానికి రెండు వందల రోజులు పని దినాలు కల్పించాలని, రోజువారి వేతనం 700 రూపాయలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం పోరాడుతుందని ఆయన పేర్కొన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ దర్శి నియోజకవర్గం కార్యదర్శి మాదపాకుల రమేష్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు హరులైన పెదలకు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు స్థలము,పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు స్థలము ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం దర్శి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి జూపల్లి కోటేశ్వరరావు, విజయ, ప్రభాకర్ రావు రామారావుఆర్ కరుణానిధి రామాంజ నేయులు లక్ష్మీ, సిహెచ్ అరుణ పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కనిగిరి, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సంధర్భంగా కనిగిరిటౌన్ బిజెపి పట్టణ అధ్యక్షుడు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంచడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దేశ రక్షణే ధ్యేయంగా స్థాపితమై, ప్రజా సంక్షేమం, దేశ నిర్మాణం కోసం అంకితమై, కోట్లాది కార్యకర్తల సంఘీభావంతో ప్రపంచంలోని అతి పెద్ద రాజకీయ పార్టీగా అవతరించినదని అన్నారు. బలమైన బిజెపి - వికసిత భారత్ లక్ష్యంగా బిజెపి పనిచేస్తుంది అని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో దేశం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ముక్కు వెంకట్ రెడ్డి, తిప్పులూరు శ్రీనివాసులు, వెంకట్, నవీన్, అంబాల కిషోర్, మనోజ్, మస్తానయ్య, చెన్న సుబ్రహ్మణ్యం, మునగా మాలకొండయ్య, తాళ్లూరు లక్ష్మణ్, వేణు, చంద్ర, నవీన్, అశోక్, చెన్నకేశవులు, బాలాజీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కరవదిలో చలివేంద్రం ప్రారంభం



ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీరామనవమి సందర్భంగా ఒంగోలు మండలం కరవది గ్రామంలో చలివేంద్రాన్ని సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ ప్రారంభించారు. అనంతరం అన్నదానాన్ని ప్రారంభించటం జరిగింది. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కరువది గ్రామంలో చలివేంద్రాన్ని, అన్నదానం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సలహాదారు మండవ సుబ్బారావు, షేక్ సర్దార్ భాష, అలా హనుమంతరావు,పాటిబండ్ల వెంకటేశ్వర్లు, మండవ సాయి సుందర్, బొడ్డపాటి వెంకట్,ముప్పవరపు నవీన్, మోటుపల్లి వెంకటేశ్వర్లు సింగంశెట్టి జాలయ్య, సింగంశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ ఆళ్లను కలసిన ప్రజలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకం మండల పరిషత్ అధ్యక్షుని ఎన్నికల బలపరీక్షలో మాజీ ఎంపీపీ ఆంజనేయరెడ్డిని ఇటీవల ఎస్సీ ఎస్టీ కేసు నమోదు కావడంతో న్యాయ స్థానం రిమాండ్ విధిం చింది ఈ కేసుపై రిమా ండ్‌లో ఉన్న ఆంజనే యరెడ్డి బెయిల్‌పై విడు దల కావడంతో రెండు రోజులుగా మండలం లోని అన్ని వర్గాల ప్రజలు ఆంజనేయరెడ్డిని కలిసిలో విడుదలైనందుకు భార్యను జైలులో ఉండి కూడా ఎన్నికల్లో అధ్యక్షురాలుగా ఎంపిక చేసినం దుకు మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## అధికార లాంఛనాలతో ఏఎస్ఐ అంత్యక్రియలు

నాగులప్పలపాడు, మేజర్‌న్యూస్ : అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్న కల్లూరి వేణుగోపాలరావు (52) సంవత్సరాలు ప్రమాదవశాత్తు మరణించడంతో ఆయన అంత్యక్రియలను ఆదివారం సాయంత్రం అధికార లాంఛనాలతో నిర్వహించారు. బంధుమిత్రులు, అధికారులు, స్నేహితులు మధ్య ఆయన నీవాసము నుండి స్మశాన వాటి వరకు అంతిమయాత్ర నిర్వహించారు. రాయపాటి శ్రీనివాసరావు రూరల్ సీఐ శ్రీకాంత్, ఐటీ కోడ్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, పలువురు డిఎస్పీలు, సిఐలు, ఐటి కోర్ సబ్ ఇన్స్పెక్టర్లు, నాగులుప్పలపాడు ఎస్సై శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.



# చంద్రన్నతోనే రామరాజ్యం: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**దర్శి, మేజర్‌న్యూస్:** జగన్ రాక్షసపాలన నుండి ప్రజలకు విముక్తి కల్గి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రామరాజ్యం పాలనకు శ్రీకారం చుట్టారని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. పట్టణంలోని అద్దంకి రోడ్డులోని సీతారామ స్వామి వారి దేవస్థానం నందు ఆదివారం జరిగిన కళ్యాణ మహోత్సవంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, కడియాల లలిత్ సాగర్ కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ఆనాడు రాముడు ధర్మభద్ర పాలనకు నిలువెత్తు నిదర్శనంగా పట్టాభిషేకం చేసి ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. ధర్మ మార్గంలో ఆనాడు శ్రీరాముడు నడిచారు. శ్రీ రాముడు ఆశీస్సులు ప్రజలందరికి ఎల్లవేళలా ఉండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో శ్రీరామచంద్రమూర్తి దయతో మీ అందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నానుఅని డాక్టర్ లక్ష్మి తెలిపారు. దేవుని దయ, ప్రజల సహకారం ఎల్లవేళలా ఉండాలని ఉంటాయని కోరుకుంటూ దర్శిని మార్గదర్శిగా తీర్చిదిద్దుతానని ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీతెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, మహిళలు దేవత మహానంది, టిడిపి యువ నాయకులు దారం సుబ్బారావు, మాజీ సొసైటీ అధ్యక్షులు కలవకొలనుచంద్ర శేఖర్ పంతులు, మాజీ ఏ.యం.సి చైర్మన్ సూరే సుబ్బారావు చిన్నా, కర్నా శ్రీను, గోపు వెంకటేశ్వర్లు, వాసు, జుల్లి కోటేశ్వరరావు, సంగు ఏడుకొండలు, మధు, గోపుశెట్టి అనూష క్లస్టర్లు, యూనిట్ ఇంచార్జిలు, బూత్ ఇంచార్జిలు కూటమి శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.







## వైభవంగా సీతారాముల కల్యాణం

**పామూరు, మేజర్‌న్యూస్:** శ్రీరామనవమి పండుగ పర్వదినం సందర్భంగా పట్టణంలోని ఎన్జీఓ కాలనీలో వెలిసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. చల్లగుండ్ల శ్రీనివాసులు సతీమణి నాగమణి దంపతులు పీటలపై కూర్చొని సీతారాముల కళ్యాణం నిర్వహించారు. వేద పండితులు కన్నుల పండుగగా నిర్వహించిన తంతును తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చల్లగుండ్ల శ్రీనివాసులు, చల్లగుండ్ల నాగమణి, దర్శి వెంకట మహీధర్ కాంత్, దరిశి శ్వేత వర్ధిని, సూరవు రాజు నాగరాజు, వెంకట కామాక్షి, ఆకుమల్ల చలపతిరావు, మిరియం రామారావు, గల్లా చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## నారాయణస్వామి దర్శించుకున్న ఏఎంసి చైర్మన్ యారవ




**పామూరు, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని నారాయ ణస్వామి సన్నిధిలో పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవస్థాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ శాలువాలతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కొమ్మి నేని వెంకటరావు, దేవస్థాన అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముని కల్యాణంలో ఎస్ఐ మురళి



దర్శి, మేజర్ న్యూస్: ప్రజల ందరు శ్రీరామ చంద్ర ప్రభు దయతో ప్రజలందరు ఎల్లవేళలా చల్లగా ఉండాలని దర్శి ఎస్ఐ యం.మురళీ అన్నారు. శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా సీత రామస్వామి దేవస్థానంలో ఎస్ఐ మురళీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శ్రీరాముడు ధర్మబద్ధ పాలనకు నిదర్శనం అని ప్రతి ఒక్కరు అయన అడుగు జాడల్లో నడవాలని ఎస్ఐ కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరాముని పాలనలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన

రేపల్లె, మేజర్‌న్యూస్: శ్రీరాముని పాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో కూడా కుల మతాల కతీతముగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు అందుకుంటూ ప్రజలు సంతోషాలతో జీవించాలని టిడిపి సీనియర్ నాయకుడు అనగాని శివప్రసాద్ అన్నారు. ఆదివారం రేపల్లె పట్టణంలో శ్రీరామ నవమి వేడుకలు చలువ పందిళ్లలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా రేపల్లె పట్టణంలో పలు పూజ మండపలలో ఆదివారం అంగరంగ వైభవంగా నవమి వేడుకలు జరిగాయి. టిడిపి సీనియర్ నాయకుడు అనగాని శివప్రసాద్ మండపాలలోని శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు వడపప్పు, పానకం, లడ్డులు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు, తెలుగుదేశం నాయకులు చెన్ను మల్లేశ్వరరావు, తాడిపత్రి మల్లికార్జునరావు, గోగినేని పట్టాభిరామారావు, నల్లూరి అజయ్ కుమార్, తాత ఏడుకొండలు, ఆలూరు దానియెల్, లక్ష్మీ నరసమ్మ, దున్న జయప్రద, రేపల్లె సురేష్, కేసన రసింహారావు, తదితరులు పాల్గొన్నారు.



## వాడవాడలా శ్రీరామనవమి వేడుకలు




దొనకొండ, మేజర్‌న్యూస్: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని వాడవాడలా సీతారాముల కళ్యాణ మహోత్సవాలు ఆది వారం ఘనంగా జరిగాయి. మండలంలోని ప్రతి గ్రామంలో రామాలయాలను సర్వాంగ సుం దరంగా అలంకరించి చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు ఆదర్శ దాంపత్యానికి నిదర్శనం సీతారా ముల కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నియమనిష్ఠలతో కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. దొనకొండ నాలుగు రోడ్ల కూడలిలోని ఆనంద ఆశ్రమంలో వెలసియున్న ఆంజనేయ సమేత సీతారామ లక్ష్మణులకు ఆలయ ధర్మకర్త భైరవానంద స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

## శ్రీరాముని జీవితం భారతీయులందరికీ ఆదర్శం




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానం ఆర్థిక నిధులతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మాణం చేసిన రామాలయాల్లో శ్రీరామనవమి ఉత్సవాలు భాగంగా అద్దేపల్లి (రామాంజనేయ నగర్)యస్టీ కాలనీ రామాలయంలో ముఖ్యఅతిథిగా ప్రోగ్రాం ఆఫీసర్ అమ్ముదు పాల్గొని మాట్లాడుతూ శ్రీరాముని జీవితం భారతీయులందరికీ ఆదర్శమని,అందుకే గ్రామ గ్రామాన వాడవాడలా రామాలయాలు నిర్మించుకుని సీతారామ కళ్యాణం మహోత్సవాలు జరుపుకుంటున్నారన్నారు. రామాయణం ద్వారా మానవ జీవన విధానం మెరుగుపడి మన కుటుంబాలు బాగుపడతాయని అందుకే రామా యణం రాముని జీవితం మనందరికీ ఆదర్శమన్నారు. అన్నదమ్ముల అనుబంధం, భార్యాభర్తల అనురాగం, తల్లిదండ్రులపై గౌరవం,తనను నమ్ముకున్న వారిని ఆదరించటం,గురువులను గౌరవించడం అనేక విషయాలు మనం రామాయణం ద్వారా తెలుసుకుంటా మన్నారు.టీటీడీ నుంచి వచ్చిన పసుపు, కుంకుమ, అక్షతలు,కంకణాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బండారు శ్రీనివాసరావు,జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు,మండల కన్వీనర్ వేల్పూరి శ్రీనివాసరావు,ధర్మ ప్రచారక్ చింతల మురళీకృష్ణ,ఇళ్ళా కిష్టయ్య,దుర్గారావు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలో ఆదివారం జరిగిన శ్రీరామనవమి పర్వదిన వేడుకలను మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని పలు శ్రీరామ ఆలయంలో ప్రజలు శ్రీరామునికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మండలంలోని ఆలకూరపాడు గ్రామంలో షిరిడి సాయిబాబా మందిరంలో శ్రీనివాస కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహి ంచారు. మండలంలోని శ్రీరామ చంద్ర స్వామి దేవాలయంలో వద్ద భక్తులకు వడపప్పు, పాన కం అందజేశారు. టంగుటూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీరామ ఆలయం వద్ద శ్రీనివాస కళ్యాణం ఘనంగా నిర్వహించారు. శ్రీరామ నవమి సందర్భంగా పలు దేవాల యాల వద్ద భక్తులకు అన్నదానం నిర్వహించారు.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు




పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్ : మండలంలోని దేవాలయాల్లో శ్రీరామనవమి పర్వదిన వేడుకలు ఆదివారం కన్నుల పండుగగా జరిగాయి. వేడుకల సందర్భంగా భక్తులు భారీగా ఆలయాలకు తరలి వచ్చారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. వేడుకల కోసం ఆలయాలను సుందరంగా తీర్చిదిద్దారు. స్వాగత తోరణాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. సీతారాముల కల్యాణం కోసం ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయాలకు తీసుకువచ్చారు. మధ్యాహ్నం 11 గంటల ప్రాంతంలో భాజాభజంత్రీలు వేదమంత్రోచ్ఛరణాల మధ్య ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణం జరిగింది. బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మం డలంలోని ఖాజీపాలెం గ్రామంలో కొలువైయున్న సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలను ఎంపీపీ దెందుకూరి సీతారామరాజు (రాము) ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. రాములవారి కల్యాణాన్ని తిలకించేందుకు పిట్టల వాని పాలెం మండలంలోని ఆయా గ్రామాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఆలయ ప్రాంగణమంతా రామ నామస్మరణతో మార్మోగిపోయింది ఆలయం ముఖద్వారా ప్రక్కనే ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మండపంలో ఉదయం కల్యాణ పూజలు ప్రారంభమయ్యాయి. మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఇవి కొనసాగాయి వేద మంత్రోచ్ఛరణ మార్మోగుతుండగా అభిజిత్ లగ్నం సమీపించగానే జీలకర్ర బెల్లం మిశ్రమాన్ని సీతారాములవారి శిరస్సుపై ఉంచారు. జగత్ కల్యాణ శుభ సన్నివేశం. తలంబ్రాల వేడుక అనంతరం బ్రహ్మ బంధనం వేశారు. దీన్ని బ్రహ్మముడి అంటారు. చతుర్వేదాలతో నూతన దంపతులకు ఆశీర్వచనం పలికారు సీతారామచంద్రస్వామి కళ్యాణ వేడుకల ఘట్టాన్ని భక్తులకు కళ్లకు కట్టినట్లుగా చూడటానికి వెయ్యి కళ్లయిన సరిపోవన్న చందనంగా నిర్వహించారు. భక్తులు ఆనందంతో మంత్రముగ్ధులై భక్తితో పరవశించిపోయారు భక్తులు సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. అనంతరం అన్న సంతర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మంతెన అనంతరం రాజు ఆలయ నిర్వాహకులు వివిధ గ్రామాల ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కోదండ సీతారాముని కల్యాణం




సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో శ్రీకోదండరామస్వామి దేవస్థానం కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆదివారం శ్రీకోదండ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా దేవస్థానంలోని శ్రీగణపతి, శ్రీసీతారామలక్ష్మణ సమేత ఆంజనేయస్వామి ప్రతిష్ఠ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా పట్టు వస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి తదుపరి అలంకరించిన కళ్యాణమండపం నందు శ్రీకోదండ సీతారామలక్ష్మణ విగ్రహాలను ప్రతిష్ఠించారు. అనంతరం ఉభయదాతలచే వేదపండితులు పూజలు నిర్వహించి మేళతాళాల మధ్య కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివార్లకు ముత్యాల తలంబ్రాలు పోసి మహానైవేద్యం సమర్పించి కర్పూరహారతులు ఇచ్చారు. శ్రీరామనవమి సందర్భంగా ఉదయం పిడుగు బ్రదర్స్ అధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయగా మధ్యాహ్నం భక్తులకు కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జ్ఞాపకార్ధం కుమారులు కదిరి ప్రకాశరావు, కదిరి బాబురావు, కదిరి పార్ధసారధి, కదిరి బాలకృష్ణ భోజన వితరణ కార్యక్రమం నిర్వహించారు. శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవం సందర్భంగా గ్రామంలో భక్తులతో సందడి నెలకొన్నది. ఈ సందర్భంగా జరిగిన కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో మాజీఎమ్మెల్యే కదిరి బాబురావు దంపతులు కుటుంబ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, ఉభయ దాతలు, గ్రామపెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పొదిలి, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం స్థానిక బెల్లంకొండ నగర్‌లోని బిజెపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బిజెపి పార్టీ కార్యాలయం, పెద్ద బస్టాండ్ సెంటర్లో భారతీయ జనతా పార్టీ జెండాలను బిజెపి నాయకులు ఆవిష్కరించారు. అనంతరం బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయ లక్ష్మి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేసేందుకు కార్యకర్తలు గట్టి కృషి చేయాలని కోరారు. అనంతరం బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి, పట్టణ అధ్యక్షులు యుద్ధం మహేష్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్ బాషా, బిజెపి సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య, మువ్వల పార్ధసారథి, రఫీ, అందిటి మురళి, సూరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎస్ చంద్రశేఖర్, ఎన్ నాగేశ్వరావు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మర్రిపూడి, మేజర్‌న్యూస్: పొదిలి నగర పంచాయతీలోని రాజుపాలెం గ్రామంలో జిల్లా బీజేపీ కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి ఎస్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు బొంతల కృష్ణ హాజరై బీజేపీ జెండాను ఎగర వేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ కార్యదర్శి వై.సుబ్బారావు, కార్యవర్గసభ్యులు సింగంశెట్టి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి మల్లికార్జున, మండల అధ్యక్షులు రమణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహేష్, ప్రధాన కార్యదర్శి భాషా, సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య, మర్రిపూడి మండల అధ్యక్షుడు సన్నమూరు సుబ్బారావు ప్రజాపతి, జిల్లా యువ మోర్చ మాజీ అధ్యక్షుడు పందిటి మురళీ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం సీతారాముల కళ్యాణం



పొదిలి, మేజర్‌న్యూస్: శ్రీరామనవమి పర్వదిన వేడుకలు ఆదివారం మండలంలోని ప్రజలు కన్నుల పండుగగా జరుపుకున్నారు. మండలంలోని కుంచేపల్లి రాములవారి దేవాలయం వద్ద సీతారాముల కళ్యాణానికి భక్తులు చలువ పందిర్లు వేసి సర్వాంగా సుందరంగా తీర్చిదిద్దారు. ఆయా పందిళ్లలో సీతారాముల కళ్యాణాన్ని భక్తుల సమక్షంలో అత్యంత కమనీయంగా రమణీయంగా జరిపించారు. సీతారాముల వారి కళ్యాణాన్ని చూసి భక్తులు కనుమయత్నంలో మునిగిపోయారు. ఈకార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బాదం రవి, ప్రియాంక దంపుతులతో పాటు, పలువురు భక్తులు పాల్గొని సీతారాముల కల్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణని తిలకించడానికి వచ్చిన భక్తులకు స్వామివారి ప్రసాదం వడపప్పు, పానకం అందజేశారు.

## శ్రీరామనవమి కల్యాణంలో ఎంపి, ఎమ్మెల్యే



ఉలవపాడు, మేజర్ న్యూస్: మండలంలోని చాకిచర్ల పంచాయతీలోని శ్రీశ్రీ నగర్ కాలనీ,పెద్దపట్టపుపాలెం గ్రామాల్లో శ్రీరామనవమి పండుగ సందర్భంగా జరిగిన శ్రీ సీతారాముల స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. కళ్యాణ కార్యక్రమం అనంతరం వేద పండితులు స్వామివారి ప్రసాదాలను ఎంపీ,ఎమ్మెల్యేకు అందజేశారు. అనంతరం పెద్దపట్టపుపాలెం గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామా రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఇరువురు నేతలు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక ప్రజలు పలు సమ స్యలను ఎంపీ, ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. సమస్యలను సావధానంగా విన్న నేతలు సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామంతోనే ఆరోగ్యం పదిలం: డాక్టర్ చాపల వంశీకృష్ణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని రంగారాయుడు చెరువుకట్టపై నిర్వహించిన శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత ప్రముఖ ఎముకలు, కీళ్ల మార్పిడి వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 250 మంది వైద్య సేవలు వినియోగించుకున్నట్లు తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ సీనియర్ ప్రసూతి, స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ చాపల శాంత కుమారి మాట్లాడుతూ రోజు వాకింగ్ చేయడం అనేక అనారోగ్య సమస్యలు దూరం చేయవచ్చని తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్ వైద్య నిపుణులు డాక్టర్ కొపొప్పోలు సౌమిత్ర పల్లవ్, జనరల్ మేనేజర్ బైరెడ్డి ప్రవీణ్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు గోపి, అనిల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కారుమంచి కాలువను పరిశీలించిన ఎమ్మెల్యే బిఎన్



చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి మండలం కారుమంచి కాలువను ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్ పరిశీలించారు. ఎమ్మెల్యేతో పాటుగా ఎన్ఆర్ఐ నల్లూరి శేషయ్య, ఎన్ఆర్ఐ తక్కెలపాటి రమేష్, ఏఎంసి చైర్మన్ మన్నం ప్రసాద్, కాట్రగడ్డ రమణయ్య, గొట్టిపాటి రాఘవరావు, రావిపాటి రాంబాబు, యడ్లపల్లి రాంబ్రహ్మం, డిసి నారాయణ, గోగినేని శ్రీనివాసరావు, కందిమల్ల గంగాధరావు, బెల్లం శ్రీనివాసరావు, మండల నాయకులు, నీటి సంఘల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చదువే నిజమైన ఆస్తి

**వార్షికోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే**
**అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బి.ఎన్**
**విద్యా సామగ్రిని అందజేసిన ఎమ్మెల్యే**




చీమకుర్తి, మేజరన్యూస్: చదువే నిజమైన ఆస్తి అని సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని పాటి మీద పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు ఎస్ కే శిలార్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజ రైన ఎమ్మెల్యే బిఎన్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ విద్య మనిషి జీవితంలో కీలకమైనదని తల్లిదండ్రులు పిల్లలు విద్యపై శ్రద్ధ పెట్టాల్సి ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బాగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. విద్యతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

### అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బి ఎన్

పాటిమీద పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో దాతలు కూడల ఎలమంద, ధర్నాసి శ్రీనివాసరావు, బిల్లా శ్రీనివాసరావు, ఇస్తర్ల ఏడుకొండలు సహకారంతో ఏర్పాటుచేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ ఆవిష్కరించి మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

### విద్యా సామాగ్రి అందజేసిన ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్

పాటిమీద పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కు ఏపీ మెడ్ వెస్ట్ గ్రానైట్ యాజమాన్యం సమకూర్చిన కంప్యూటర్, ప్రింటర్, బీరువా, టేబుల్లు, ఇన్వెటర్లు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ చేతుల మీదుగా పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సహకరిస్తున్న ఏపీ మిడ్ వేస్ట్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు, పాఠశాల వార్షికోత్సవాలకు సహకరించిన కూడల ఎలమంద, ధర్నాసి శ్రీనివాసరావు, బిల్లా శ్రీనివాసరావు, ఇస్తర్ల ఏడుకొండలు ను ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్‌ను ఉపాధ్యాయులు మరియు దాతలు, విద్యాకమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో టిడిపి బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షుడు మన్నం ప్రసాద్, మండల అధ్యక్షుడు గొట్టిపాటి రాఘవరావు, జనసేన నాయకులు తాతినేని శ్రీరామ్, నాగరాజు, మాజీ సర్పంచ్ కె కరుణాకర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఇస్తర్ల ఏడుకొండలు, డి చందు, బ్రహ్మారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ఎస్.కె శిలార్, ఉపాధ్యాయులు ఎస్ వి సంజీవి, వాకా కవిత, ఎం విజయలక్ష్మి, నల్లూరి వెంకటేశ్వరరావు, ఎన్ శివపార్వతి, సాంబశివరావు, జయప్రద, యాకోబు, చలువాది శ్రీనివాసరావు, బి దాసు, విద్యా కమిటీ చైర్మన్ బిల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవ విగ్రహాలకు పంచ లోహాలతో ఆయుధాలు సమర్పించిన ఉపేంద్రగుప్తా



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు, సంతోషి ఎలక్ట్రికల్ షాప్ అధినేత కోళ్ళపూడి ఉపేంద్ర గుప్త దంపతులు ఆదివారం శృంగారపురం రామాలయం లోని ఉత్సవ విగ్రహములకు అనగా రామలక్ష్మణులకు బాణములు, విల్లులు, హనుమంతుల వారికి గద పంచలోహములతో చేసి సమర్పించారు. ఈ సందర్భంగా ఉపేంద్ర గుప్తా మాట్లాడుతూ మాకు ఈ భాగ్యమును కల్పించినటువంటి శృంగారపురం రామాలయం కమిటీ సభ్యులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలయజేశారు.

## గోల్డ్‌మెడల్ సాధించిన రమేష్‌నాయుడును సత్కరించిన అనగాని శివప్రసాద్



రేపల్లె, మేజర్‌న్యూస్: క్రీడలలో నైపుణ్యం సాధిస్తూ రాష్ట్ర దేశ ప్రతిష్ట కోసం అహర్నిశలు ఆలు పెరగని క్రీడాకారుడు రమేష్ నాయుడు దేశానికి ఆదర్శమని టిడిపి సీనియర్ నాయకుడు అనగాని శివప్రసాద్ అన్నారు. ఆదివారం రేపల్లె రూరల్ మండలం బేతపూడి గ్రామంలో సిసింద్రీ మెమోరియల్ ఆధ్వర్యంలో మహిళా కబడ్డీ పోటీలను నిర్వహించారు. జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్స్ సాధించిన రమేష్ నాయుడును టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్,వంతాని మురళీధరరావు ,కుడితిపూడి నరసింహ రావు , బెల్లంకొండ రాఘవ , గుర్రం మురహరి రావు. రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు సాంబశివరావు, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు గ్రామ టిడిపి నాయకులు పాల్గొని రమేష్ నాయుడును ఘనంగా సన్మానించారు.

## సీతారాముల కళ్యాణ మహోత్సవం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం శృంగారపురం లో వేంచేసి ఉన్న శ్రీ సీతా సమేత అభయ కోదండ రామస్వామి వారి దేవాలయంలో ఆదివారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని రాములవారికి సాంగ సపరివారముగా దివ్య అభిషేక కార్యక్రమం, సీతారాముల వారి కళ్యాణం నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. అనంతరం సాయంత్రం పురవీధుల్లో స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు శ్రీ సీతా సమేత అభయ కోదండ రామస్వామి దేవాలయం కమిటీ సభ్యులు.

## అందరి విశ్వాసాలను గౌరవించే విధానమే క్రైస్తవ్యం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: స్థానిక భట్టిప్రోలు లోని క్రైస్తవ సంఘాల కాపరులు విశ్వాసులు ముక్త కంఠం తో పాస్టర్ పగడాల ప్రవీణ్ మరణం వెనుక ఉన్న అసలు వాస్తవాలను వెలికి తీయాలని క్రైస్తవులకు న్యాయం జరిపించాలని పాస్టర్ లు అన్నారు. ఆదివారం భట్టిప్రోలులోని భట్టిప్రోలు,రైలుపేట లోని క్రైస్తవ సంఘాలు భట్టిప్రోలు అంబేద్కర్ సెంటర్ నుండి అద్దేపల్లి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ తో నినదించాయి. ఈ కార్యక్రమము లో దైవజనులు మాట్లాడుతూ క్రైస్తవ్యం అందరి క్షేమం కోరే మనసు కలినది అని అందరూ సమానత్వం కలిగి ఉండాలని, సమాజ హితవు కోరే వారని మనుష లందరు ఒక్కటే అని తెలియజేసి శాంతి సమాధానము కొరకు ప్రవీణ్ పగడాల కుటుంబ ఆదరణ కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమ ములో భట్టిప్రోలు రైలుపెట క్రైస్తవ సంఘాల పెద్దలు,స్త్రీలు, యవనస్తులు,పిల్లలు పాల్గొన్నారు.

## గంగమ్మ గుడి నిర్మాణానికి లక్ష విరాళం



పామూరు, మేజర్‌న్యూస్: తూర్పు కోడిగుడ్లపాడు పంచాయతీ పరిధిలోని జంగాలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గంగమ్మ దేవాలయానికి గ్రామానికి చెందిన దారపనేని హేయన్నారాయణ చౌదరి లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. ఆదివారం విరాళాన్ని తూర్పు కోడిగుడ్లపాడు సర్పంచ్ దారపనేని కొండబాబు, తిరివీధి ముకుందరావు, విజయకుమార్‌ల చేతులమీదుగా దేవస్థాన కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో దారపనేని విష్ణువర్ధన్, కేశవరావు, గడ్డం శేషాద్రి, మానం వెంగళరావు, గురవయ్య, చెనికల వెంకటరత్నం, ఎలికా నవీన్, ధనియాల బాలయ్య పాల్గొన్నారు.

# శ్రీరామనవమి ఉత్సవాలలో బొమ్మిడి రామకృష్ణ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని ఆయా గ్రామాలలో ప్రజలు శ్రీరామనవమి సందర్భంగా దేవాలయాలలో భక్తిశ్రద్ధలతో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు మండల కేంద్రమైన నిజాంపట్నంలోని ప్రజలు అత్యంత గా జరుపుకునే పండగలలో శ్రీరామనవమి ఒకటి ఈ నవమి అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రజలు జరుపుకుంటారని టిడిపి నాయకులు అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ తెలియజేశారు. ఆదివారం నిజాంపట్నంలోని రమణా నగర్ కాలనీ, కొత్త బస్టాండ్ పక్కనే ఉన్న శ్రీరామాలయం మరియు ఎక్స్ మిలిటరీ కాలనీలోని ఉన్న శ్రీరామ మందిరంలో జరుపుకుంటున్న ఉత్సవాలలో బొమ్మిడి రామకృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. మీ జీవితాల్లో కూడా ఆ శ్రీరాముడు వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించరు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తాతా నాగేశ్వరరావు, బోటు యూనియన్ వైస్ ప్రెసిడెంట్ నరసింహమూర్తి నాయుడు, సామాజిక వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ఇమ్రాన్ ఖాన్, కన్నా నాగరాజు, మరియు నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు ఉన్నారు.

# వాసవినగర్‌లోకి రోటరీ కార్యాలయం మార్పు



అద్దంకి, మేజర్‌న్యూస్: గత మూడు సంవత్సరాలనుండి మెయిన్ రోడ్ లోని చిన్ని మురళీ కృష్ణ బిల్డింగ్ లో ఉండి కార్యక్రమాలు నిర్వహించిన రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి కార్యాలయాన్ని వాసవి నగర్ లోని రామశాస్త్రి వీధి నందుగల ఆఫీసర్స్ క్లబ్ బిల్డింగ్ లోకి మార్చడం జరిగింది. నూతన కార్యాలయంలో మొదటి సారిగా శ్రీరామనవమి వేడుక, మరియు క్లబ్ పూర్వ అధ్యక్షులు పి ఎల్ వి నరసింహారావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, డాక్టర్ దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, చిన్ని మురళీ కృష్ణ, సయ్యద్ మౌలాలి, ఊటుకూరు రామకోటేశ్వరావు, గాడేపల్లి దివాకరదత్తు, అద్దంకి లేవి ప్రసాద్, అన్నంగి సుబ్బారావు, అళహరి హరి ప్రసాద్, క్రాంతి రంగారావు, కరి రామయ్య, గురుశేఖర్, సంకా బాబు, పసుపులేటి ఆంజనేయులు, నర్రా శ్రీ లక్ష్మి, పార్వతి, జాగర్లమూడి శివకుమార్, తదితరులు పాల్గొని నరసింహారావు చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీనారాయణస్వామి దేవస్థానంలో పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణ స్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టు ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం ఆధ్వర్యంలో స్వామివారికి మహానైవేద్యం సమర్పించి పూజలు చేసి హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు భోజనవితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు, దేవస్థానం ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ, కె.వెంకటరావు, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## కదిరిని కలసిన నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీఎమ్మెల్యే కదిరిబాబూరావును మండలానికి జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి,మండల వైసిపి అధ్యక్షుడు పాలగుళ్ల మల్లిఖార్జునరెడ్డి, పలు నాయకులు కలిశారు. ఆదివారం శ్రీరామనవమి పండుగ సందర్భంగా వచ్చిన కదిరి బాబురావును పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు కలిసి దేవస్థానంలో పూజలు చేసి కళ్యాణ మహోత్సవం వీక్షించి అనంతరం జరిగిన అన్న దాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మం లో మాజీఎమ్మెల్యే కదిరిబాబురావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, మం డల వైసిపి అధ్యక్షుడు పాలగుళ్ల మల్లికా ర్జునరెడ్డి, సర్పంచులు రాధాకృష్ణారెడ్డి, షేక్ ఖాదర్‌వలీ బుజ్జి, నాయకులు సిద్దు వెంకటరెడ్డి, డి.జయరెడ్డి, మన్నే పల్లి వెంకటరవి, బసివి శేఖర్, జి.రంగారెడ్డి, పలు వురు నాయకులు, అభిమానులు, స్థానికులు ఉన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పలు గ్రామాల్లో సీతారాముల దేవస్థానంలో సీతారాముల కళ్యాణం మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాల్లోని దేవాలయాల్లో సీతారాముల కళ్యాణం ఉభయ దాతలు కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తూర్పు గంగవరం గ్రామంలో కోదండ రామాలయంలో పెళ్లి పీటల మీద అత్తులూరి శ్రీనివాసరావు, సునీత దంపతులు స్వామివారి కళ్యాణ వేడుకలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సీతారామ దీక్షితులు సాయి దీక్షితులు స్వామివారి కళ్యాణ కార్యక్రమ ఉత్సవాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కళ్యాణం తిల కించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ వారు వచ్చిన భక్తుల కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకు ండా అన్ని ఏర్పాట్లు చేశారు.




## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.శ్రీనివాస్ గారుబీజేపీ జెండాను ఎగరవేసి మిఠాయిలు పంచి అనంతరం జరిగిన కార్యక్రమంలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ బిజెపి పార్టీకి కార్యకర్తలే వెన్నెముకని బిజెపి నినాదం సబ్కా సాత్ సబ్కా వికాస్ కార్యక్రమాన్ని అట్టడుగు వర్గాలు అందరికీ చేరేటట్లు చూడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ దేవిశెట్టి చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు పొదర్తి ఆంజనేయులు, శాతరాజుపల్లి ప్రవీణ్, రాజా శ్రీకాంత్, డాక్టర్ కిరణ్ జి.సతీష్ రామకృష్ణ, కరీం వెంకటేశ్వర్లు, రంగారావు, సానికొమ్మ వెంకటేశ్వర రెడ్డి, శివ ప్రసాద్, రంగారావు, భవాని, కొప్పరపు రామ్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసి చైర్మన్ యారవ శ్రీనుకు సన్మానం

– సన్మానించిన బొల్లా నరసింహారావు



పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్‌ను టిడిపి నేతలు సన్మానించారు. ఏఎంసీ చైర్మన్‌గా నియమించ బడంతో ఆదివారం పట్టణంలోని యారవ క్యాంపు కార్యాలయంలో ఆదివారం టిడిపి యువ నాయకులు లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, తూర్పు కోడిగుడ్లపాడు సర్పంచ్ దారపనేని కొండబాబు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీకి వన్నె తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ధనమ్మకి యక్కంటి ఘన నివాళి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండలంలోని హనుమంతునిపాడు గ్రామంలో గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన జటిక ధనమ్మ మృతదేవానికి దేహానికి నివాళులు అర్పించిన మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ రాజారావు, సీనియర్ నాయకులు శ్రీరాములు రెడ్డి, వేశపోగు జక్కరయ్య, మాజీ కో అప్షన్ మౌలాలి, ఇమ్మానుయేలు, దేవయ్య, దానియేలు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వైయస్సార్ పార్టీ ధనమ్మ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలియజేశారు.

## పర్మిట్ రూముల దందా

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి పరిధిలో మద్యం షాపుల వద్ద అనాధికారికంగా రూములో ఏర్పాటు చేసి మద్యం తాగేందుకు తగిన ఏర్పాట్లు చేసి దందాలు కొనసాగిస్తున్నారు. అర్బన్ మరియు రూరల్ పరిధిలో 9 షాపులు నడుస్తుండగా వాటిల్లో అర్బన్‌లో ఐదు షాపులు రూరల్ నాలుగు షాపులు నడుస్తున్నాయి. ఈషాపుల నిర్వహణ మద్యం అమ్మకాలు చేపట్టాలని నిబంధనలు ఉన్నాయని స్థానిక ఎక్సైజ్ శాఖ అధికారులు టెండర్లు నాడే తెలియజేశారు. కానీ నిర్వాహకులు వివిధ లాలూచీల వ్యవహారంతో తగినంత ముట్ట చెప్పుకుంటూ వ్యాపార వృద్ధిని కొనసాగించేందుకు నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలు వ్యాపారం కొనసాగించేందుకు షాపుల వద్దే సిట్టింగులను ఏర్పాటు చేసి అక్కడే మద్యం సేవించేలా తగిన ఏర్పాట్లను ఒకరికి ఒకరు పోటీపడి ఏర్పాటు చేశారు. స్థానికంగా ఉన్న ఎక్సైజ్ శాఖ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు ప్రజలు విమర్శిస్తున్నారు. ఇలాంటి చర్యల వల్ల సమస్యలు ఏర్పడే అవకాశం ఉందని ప్రజలు విమర్శలు కొనసాగిస్తున్నారు.

**చీమకుర్తి ఎక్సైజ్ సీఐ సుకన్యను వివరణ కోరగా**


చీమకుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో మద్యం అమ్మకా లకు మాత్రమే షాపులకు అనుమతులు ఉన్నాయని, మద్యం సేవించడానికి (పర్మిట్ రూములకు) ఎలాంటి అనుమతులు లేవని, కేవలం మద్యం అమ్మకాలకే మద్యం షాపులకు అనుమతులు ఉన్నాయని ఎక్సైజ్ సీఐ సుకన్య తెలిపారు.

## చిన్నారికట్ల కోదండరామస్వామి ఆలయ పాలకమండలి ప్రమాణ స్వీకారంలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్:మండలంలోని చినారికట్లలో శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ చెన్న మల్లేశ్వర స్వామి, కోదండ రామాలయ నూతన పాలకమండలి ఎన్నికల్లో కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, పారిశ్రామికవేత్త ఉడుముల లక్ష్మీనారాయణ రెడ్డిలు పాల్గొన్నారు. వారి ఆధ్వర్యంలో చిన్నారికట్ల శ్రీ గంగా పార్వతి సమేత శ్రీచెన్నమల్లేశ్వరస్వామి కోదండ రామాలయ దేవస్థానం నూతన పాలక మండలి చైర్మన్‌గా గోదా వెలుగొండరెడ్డి, వైస్ చైర్మన్‌గా మోరబోయిన మురళీకృష్ణ కోశాధికారిగా ఏలూరి సంజీవరెడ్డి, కమిటీ సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు.

## శ్రీరాముడు అందరికీ ఆదర్శం



ఒంగోలు, మేజర్‌న్యూస్: శాంతి, సత్యం, ధర్మానికి ప్రతిరూపమైన శ్రీరాముడు అందరికీ ఆదర్శ ప్రాయుడని ఒంగోలు వన్‌టౌన్ సీఐ నాగరాజు అన్నారు. స్థానిక కొణిజేడు బస్టాండ్‌లోని సీతారాముల వారి దేవస్థానంలో ఉదయ స్వామి అర్చకత్వంలో భక్తిశ్రద్ధలతో వేలాది భక్తుల నడుమ అంగరంగ వైభవంగా జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షులు పోతంశెట్టి దుర్గాప్రసాద్, కార్యదర్శి పోకల సీతమ్మ, సభ్యులు లక్ష్మీ, చెన్ను రమేష్, చెన్ను రాఘవ, పోతంశెట్టి ఈశ్వర్, కుర్రా ప్రసాద్ బాబు, పెద్దిశెట్టి వరలక్ష్మి, కొప్పురావూరి సురేష్, అడుసుమల్లి వెంకట్రావు, దండే అనిల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భారీ స్థాయి లో భక్తులకు అన్నదానకార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ వేడుకలు



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలం లోని ఏల్చూరు గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బిజెపి శ్రేణులు ఘన ంగా నిర్వహించాయి బిజెపి మండల అధ్యక్షులు దేవరపల్లి నరసింహారెడ్డి ప్రధానకార్యదర్శి సిరిపురం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి నాయకులు దుదెల చినగాలయ్య బిజెపి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏపి మెడికల్ కౌన్సిల్ నెంబర్ స్వర్ణగీతకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు



పొదిలి, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మెంబర్గా ప్రమాణస్వీకారం చేసిన డాక్టర్ స్వర్ణ గీత, ఆయన కుమారుడు డాక్టర్ స్వర్ణ ప్రీతంను ఆదివారం స్థానిక గీతానర్సింగ్ హోమ్‌లో తెలుగు దేశం పార్టీ నాయ కులు కాకునూరి సూర్య, షేక్ బాషా, చీమలమర్రి నిశాంత్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం స్వర్ణగీత, ఆయన కుమారుడు స్వర్ణ ప్రీతంకు శాలువా కప్పి ఘనంగా సత్కరిం చారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.

## కనులపండువగా శ్రీరామనవమి వేడుకలు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు ఎంతో వైభవంగా నిర్వహించారు, తర్లుపాడు గ్రామం లో వెలసిన శ్రీ పట్టాభి రామ స్వామి ఆలయం, కొండండ రామ స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త నేరెళ్ల కార్తీక్, సోమిశెట్టి వారి ఆధ్వర్యంలో ముదిరాజ్ కాలనిలో గల రాములవారి ఆలయంలో ఘనంగా వేద పండితులు ఓరుగంటి శ్రీరామ శర్మ, ఓరుగంటి పవన్‌కుమార్‌శర్మ, కారంపూడి సాయి మోహన్ వారిచే ప్రత్యేక అభిషేకాలు సీతారాముల కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓరుగంటి శ్రీరామ్ విచ్చేసిన భక్తులకు శ్రీరాముని విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పోలేపల్లి జనార్దన్, కశెట్టి జగన్ బాబు, కొలగట్ల నారాయణ రెడ్డి, గాధంశెట్టి శేషగిరిరావు, నేరెళ్ల సాంబ, జవ్వాజి విజయ భాస్కరరావు, సూరే సువర్ణ, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు




సంతమాగులూరు మేజర్ న్యూస్: శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా మండ లంలోని సొంతమాగులూరు మక్కిన వారి పాలెం కొమ్మాల పాడు కుప్పరం వెల్లలచెరువు మామిళ్లపల్లి గ్రామాలలో నిర్వహించారు కుందూరులోని చెరువుకట్టపై గల వీరాంజ నేయస్వామి దేవాలయం వద్ద రెండు భారీ ఎలక్ట్రిక్ ప్రభలను ఏర్పాటు చేశారు అనంతరం భారీ ఎత్తున అన్నదానకార్యక్రమాన్ని నిర్వహించారు.

## గంగమ్మకి బూచేపల్లి ప్రత్యేక పూజలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన గుంటి గంగా భవాని అమ్మవారి దేవస్థానంలో దర్శి నియోజకవర్గ శాసన సభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వెంకా యమ్మ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో గుంటి గంగ భవాని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు కామేశ్వర శర్మ అమ్మవారి పూజారి బాలరాజు యాదవ్ అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మార్బుల్స్ టైల్స్ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలి: అందే నాసరయ్య




మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్బుల్ టైల్స్ అండ్ గ్రానైట్ యూనియన్ (ఏఐటియుసి) విస్తృత స్థాయి సమావేశం ఆదివారం పూల సుబ్బయ్య శాంతి భవనంలో జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు అందే నాసరయ్య మాట్లాడుతూ మార్బుల్ టైల్స్ వర్కర్స్ ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లో ఉన్న రూ.40 వేల క్లెయిమ్స్ పరిష్కరించాలని, భవన నిర్మాణ కార్మికుడు ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.5లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఎస్కె ఖాసిం మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు లేక కార్మికులు జీవనోపాధి కోసం వలస వెళుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

**నూతన కమిటీ ఎన్నిక:**

మార్బుల్ టైల్స్ అండ్ గ్రానైట్ యూనియన్ నూతన కమిటి ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షులుగా డేవిడ్‌రాజు, ప్రధాన కార్య దర్శి అనిల్‌కుమార్, సహాయకార్యదర్శులుగా ఎస్‌కె.వలి, ప్రభువు ఎన్నికయ్యారు.

## ఎంపి, ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన శ్రీశ్రీ నగర్ మహిళలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: శ్రీరామనవమి పండుగ సందర్భంగా నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,కం దుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చాకివర్ల శ్రీశ్రీనగర్‌లో జరుగుతున్న కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. శ్రీరాములవారి దేవాలయం అసంపూర్తిగా మిగిలి ఉందని తెలుసుకొని పూర్తి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈనెల 14వ తేదీ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆటల పోటీలకు భోజనాలకు రూ.70 వేలు అందచేశారు. ఈ సందర్భంగా మహిళలు ఎంపీ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సుదర్శి శ్రీనివాసులు, ధన్నాసి మధు, సుదర్శి చెన్నకేశవులు, తాటితోటి రవికుమార్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జూటూరి రాంబాబు, సుదర్శి సుకుమార్, సుదర్శి హరికృష్ణ పాల్గొన్నారు.

## అమెరికాలోని డల్లాస్‌లో ఎమ్మెల్యే కందులను కలసిన టిడిపి, జనసేన నాయకులు



పొదిలి, మేజర్ న్యూస్: అమెరికాలోని డల్లాస్ నగరంలో జరి గిన టిడిపి ఎన్నారై ఆత్మీయ సమావేశంలో ఆదివారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి హాజర య్యారు. ఈ కార్య క్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లాలోని పొదిలి పట్నం జిల్లా 20వ వార్డు టిడిపి నాయకులు, షేక్ ఖాదర్ వలీ, జనసేన పార్టీకి చెందిన ఎన్ఆర్ఐ వింగ్ ప్రెసిడెంట్ తెనాలి నరసింహారావులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ అమెరికాతోపాటు పుట్టి పెరిగిన గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్ఐ అజయ్‌బాబు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక ఆర్య వైశ్య కళ్యాణ మండపం ప్రాంగణం ఆవరణలో ఆదివారం ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సంతనూతల పాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు ప్రారంభించారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ ఆధ్వర్యంలో శిఖాకొల్లి కోటంశెట్టి, వెంకట సుబ్బమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు బెంగళూరుకు చెందిన ఇంజనీర్ శిఖాకొల్లి సత్య నారాయణ ఈ చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మొదటి రోజున సబ్ ఇన్స్పెక్టర్ అజయ్ బాబుచే మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ వారిని సబ్ ఇన్స్పెక్టర్ అజయ్ బాబు ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ అధ్యక్షులు వేమా మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులు శిఖాకొల్లి సత్యనారాయణ, సెక్రెటరీ పబ్బిశెట్టి. ఆంజనేయులు, కోశాధికారి వేమా చిన వెంకట కృష్ణారావు, కమిటీ సభ్యులు, గ్రామాభివృద్ధి నాయకులు చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, సాదినేని శ్రీరామమూర్తి, పావులూరి నారాయణ స్వామి చౌదరి, చెరుకూరి వెంకటసుబ్బయ్య వేమా అంకం శెట్టి, శిఖాకొల్లి ఉమా, మట్టా పోలిశెట్టి, సీనియర్ జర్నలిస్టు శిఖాకొల్లి శ్రీనివాస రావు, ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాసు సేవలను అభినందించిన కేంద్రమంత్రి పెమ్మసాని





పొదిలి, మేజర్‌న్యూస్: అమెరికాలోని డల్లాస్ నగరంలో మార్కాపురం, ఆముదలవలస ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, కూన రవికుమార్ ల ఆధ్వర్యంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, కాసు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాసు వెంకటేశ్వరరెడ్డి కేంద్ర గ్రామీణ అభివృద్ధి సమాచార శాఖమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. కాసు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మార్కాపురం నియోజకవర్గంలోని కొనకనమిట్ల, పొదిలి మండలంలో ఆపదలో ఉన్నవారికి ఎన్నో సేవా కార్యక్రమాలు కాసు చేశారని కేంద్రమంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు. అందుకు స్పందించిన కేంద్ర మంత్రి చంద్రశేఖర్ కాసు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భవి ష్యత్తులో చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకు సేవలు అందించటంతో పాటు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. తన చివరి శ్వాస ఉన్నంతవరకు పేద ప్రజలకు సేవలు అందించడంతో పాటు టిడిపి పరువు పోతానికి తన శక్తి మేరకు కృషి చేస్తానని కాసు హామీ ఇచ్చారు.

# వైభవంగా శ్రీరామనవమి వేడుకలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తిలో శ్రీరామనవమి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. వేడుకల సందర్భంగా భక్తులు భారీగా ఆలయాలకు తరలివచ్చారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. వేడుకల కోసం ఆలయాలను సుందరంగా తీర్చిదిద్దారు. సీతారాముల కళ్యాణం కోసం ఉత్సవ విగ్రహాలను ఊరే గింపుగా ఆలయాలకు తీసుకొచ్చారు. భాజా భజంత్రీలు వేదమంత్రోచ్చారణ మధ్య ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది.

**గరిక మెట్టలో....**

స్థానిక గరికమట్టలోని సీతారామాంజనేయ దేవ స్థానంలో శ్రీరామనవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎఎంసీ మాజీ చైర్మన్ డాక్టర్ మారం వెంకారెడ్డి ధర్మపత్ని పిచ్చమ్మ దంపతులు స్వామివారికి నూతన పట్టు వస్త్రాలను, ముత్యాల హారాలను సమర్పించి సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించి,భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**పల్లపోతు వారి వీధిలో...**

స్థానిక పల్లపోతు వారి వీధిలో సీతారామ దేవస్థానం లో శ్రీరామదుండు కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణం కన్నులు పండుగ జరిగింది. తిరుపతి తిరుమల దేవస్థానం అర్చకులు పరంకుశం సాయి కృష్ణమాచార్య బట్లలు మరియు శ్రీనివాసమూర్తి పర్యవేక్షణలో కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

**నెహ్రూనగర్‌లో...**

స్థానిక నెహ్రూనగర్‌లోని కోదండ రామస్వామి దేవస్థానంలో సీతారామ కళ్యాణాన్ని వైభవంగా నిర్వహిం చారు. కాకినాడ, కనకదుర్గ తోలుబొమ్మలాట కళాబృందం చే రామాయణ చరిత్ర తోలుబొమ్మలాట భక్తులను విశే షంగా ఆకట్టుకుంది. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# వైభవంగా గంధ మహోత్సవం, శ్రీసీతారాముల కళ్యాణం



కనిగిరి, మేజర్‌న్యూస్:స్థానిక సాయిబాబా దేవస్థానంలో శ్రీరామనవమి సందర్భంగా ఆది వారం బాబా వారికి గంధ మహోత్సవం, సీతా రాముల వారి కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన గంధ మహోత్సవం ఊరే గింపులో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు.బాబా దేవస్థానం నుండి మేళ తాళాలతో దేవస్థాన కమిటీ సభ్యులు, భక్తులు, సాయి మహిళా బృందం ఊరేగింపుగా దేవస్థానకమిటీ అధ్యక్షులు కొప్పరపు కోట వెంకట సత్యనారా యణ నివాస గృహానికి చేరుకొని గంధ మహోత్సవంతో తిరిగి ఊరేగింపుగా దేవస్థానానికి చేరుకున్నారు .అనంతరం బాబా దేవస్థానం వద్ద శ్రీ సీతారాముల వారి కళ్యాణం వైభవంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ షిరిడి సాయిబాబా దేవ స్థానం అభివృద్ధికి నా శాయ శక్తుల కృషి చేస్తానని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నూతన కమిటీ చూడాలని అన్నారు. దేవస్థానంలో ధ్యానమందిరం ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానన్నారు. శ్రీసీతారాముల కళ్యాణ మహోత్స వాన్ని అనిల్ శర్మ, మణికంఠ, నారాయణ ప్రిన్స్‌లు నిర్వహించారు. సీతారాముల కల్యాణానికి పట్టణం లోని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షులు కోట వెంకట సత్యనారాయణ దంపతులు పాల్గొన్నారు. గంధ మహోత్సవం ఊరేగింపులో దేవస్థాన కమిటీ గౌరవ అధ్యక్షులు బోయెళ్ళ తిరుపతిరెడ్డి, జాతీయ వాసవీ సత్రాల సముదాయాల చైర్మన్ దేవకి వెంక టేశ్వర్లు, అధ్యక్ష కార్యదర్శులు కొప్పరపు సత్యాలు, ఓబుల్ రెడ్డి కోశాధికారి ధర్మారావు సంయుక్త కార్యదర్శి కోలిపర్తి మారుతి కుమార్, సంయుక్త కోశాధికారి వాగిచర్ల వెంకటేశ్వర్లు, దేవస్థానం కమిటీ పూర్వపు అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, చప్పరం వాసు, దేవస్థాన కమిటీ కార్యవర్గం సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వేడుకగా జూబ్లియంట్ పాఠశాల వార్షికోత్సవం

## పాల్గొన్న ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ - ఆకట్టుకున్న చిన్నారులు నృత్యాలు




ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని రాజీవ్ నగర్ వద్ద గల జూబ్లియంట్ పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎం విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో విశాలమైన ఆట మైదానం కలిగి చక్కని వాతావరణంలో పిల్లలు చదువుకునేందుకు ఏర్పాటు చేసిన యాజమాన్యాన్ని అభినందిస్తూ పిల్లలు చక్కగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. అలాగే ఆర్ వేణుగోపాల్ అసిస్టెంట్ కమిషనర్ కమర్షియల్ టాక్స్ వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు శారీరిక బుద్ధిబలం మరియు మంచి క్రమశిక్షణ కలిగిన నడవడికతో తల్లిదండ్రులకు సంతోషం కలిగించాలని తెలిపారు. డాక్టర్ కొర్రపాటి సుధాకర్ ఇఎన్టి సర్జన్ మాట్లాడుతూ నేటి కాలంలో విద్యార్థులు సెల్ఫోన్తో ఎక్కువ కాలం గడుపుతున్నారని తల్లిదండ్రులు అది గమనించి మంచి పుస్తకం పఠనం, ఆటపాటల ద్వారా విద్యార్థులలో సృజనాత్మకతని తద్వారా మంచి ఫలితాన్ని రాబట్టవచ్చని తెలిపారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ ఆదర్శ భావాలతో ఆరోగ్యకరమైన వాతావరణంలో విద్యార్థులు విద్య అభ్యసించేందుకు ఇటువంటి పాఠశాలను నిర్మించామని భవిష్యత్తులో విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగేందుకు మా వంతు ప్రయత్నం చేస్తామని తెలిపారు అనంతరం విద్యార్థులకు బహుమతి ప్రధానం మరియు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెడల్స్ బహూకరించారు. అనంతరం పిల్లలు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు తల్లిదండ్రులు వారి బంధుమిత్రులతో హాజరయ్యారు ఈ సందర్భంగా పిల్లలు పలు రకాల వృత్తి ప్రదర్శన స్కిడ్లు మరియు పాటలతో అలరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# కనులపండువగా శ్రీరామనవమి వేడుకలు



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలో శ్రీరామ నవమి వేడుకలు ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. పట్టణంలోని రాములవారి దేవాలయాల్లో దేవతా మూర్తుల ఉత్సవ విగ్రహాలను పట్టు వస్త్రాలు, పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం శ్రీ సీతారాముల కళ్యాణం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తం గా నిర్వహించారు. ఉభయ దాతలు కల్యాణంలో కూర్చు న్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆల యాలను సందర్శించి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యేను స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించి ప్రసాదాలు అంద జేశారు.ఆలయాలల్లో అన్నదానంతో పాటు వడపప్పు, పానకం పంపిణీ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా బిజేపి ఆవిర్భావ దినోత్సవం

## ఒంగోలులో పార్టీ జెండా ఆవిష్కరణ-కల్యాణ్ చక్రవర్తి అధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: భారతీయ జనతాపార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో ఒంగోలు చెన్నకేశవ స్వామి మాన్యంలో పార్టీ జెండా ఆవి ష్కరణ చేసి ర్యాలీని ఆదివారం ఘనంగా నిర్వహించారు. తదుపరి కార్యకర్తలతో కలిసి చెన్నకేశవ మన్యం, సుజాతానగర్, శ్రీరామ కాలనీ,వెంకటేశ్వర కాలనీ, నేతాజి కాలనీ, ఎన్జీవో కాలనీ, అంజయ్య రోడ్, సత్యనారాయణ పురం, మంగ మూరు రోడ్డు లంబాడి డొంక వంటి 17 డివిజన్స్ లో బిజెపి పార్టీ జెండాను ఆవిష్కరించి మిఠా యిలుపంచారు. జెండా ఆవిష్కరిం చిన అనంతరం కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ బీజేపీ కార్యకర్తలకు, రాష్ట్ర ప్రజలకు బీజేపీ ఆవిర్భావ దినోత్సవం, శ్రీరామ నవమి శు భాకాంక్షలు తెలియచేశారు. ప్రధాని నరేంద్ర మోడీ వికసిత భారత నిర్మాణ సంకల్పంతో, దేశ అభివృధి అనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నారు. రాష్ట్రంలో బిజెపి ఎదుగుదలకు ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. ఒంగోలులో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తున్నామని కల్యాణ్ చక్రవర్తి అన్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సేగ్గం శ్రీనివాసరావు మాట్లాడుతూ బిజెపి పార్టీ ఆవిర్భావం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం, జిల్లాలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న కార్యకర్తలను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు యోగయ్య యాదవ్, డాక్టర్ నరసింహ రావుతో పాటు బిజెపి నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బిజెపి కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రేపల్లె, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి భారతదేశాన్ని కంటికి రెప్పవల్లి కాపాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సేవలు ప్రశంసనీయమని రేపల్లె బిజెపి పట్టణ అధ్యక్షుడు వాకా శివరాం ప్రసాద్ అన్నారు. ఆదివారం పట్టణ బిజెపి కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలకు, నాయకులు స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వాకా శివరాం ప్రసాద్ , బాపట్ల జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మోర్ల కృష్ణ ప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు చారు గుండ్ల కిషోర్ బాబు, అన్నం సాయి వరప్రసాద్, మొద్దుసురేష్, పిన్ని సాంబశివరావు, సింహాద్రి మాణిక్యాల రావు, కె .నాగలీల, పినపాల సాయి ఓబాబు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బేతపూ డి వెంకటేశ్వరరావు, అబిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అద్దంకిలో పట్టణంలో...



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని బంగ్లారోడ్డులో భారతీయ జనతాపార్టీ ఆవీర్భావ ధినోత్సవ వేడుకలు ఆదివారం ఎంతో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా బాపట్ల జిల్లా ఇంచార్జ్ పులివెంకట కృష్ణారెడ్డి, స్థాపన దివస్ ప్రోగ్రాం జిల్లా కో కన్వీనర్ మంచెళ్ళ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా పార్టీ జెండాను అవిష్కరించి అనంతరం బైక్ ర్యాలి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అద్దంకి పట్టణ అధ్యక్షుడు కాలేషాబాబు, కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ పర్చూరి శ్రీనివాసరావు, నియోజకవర్గ నాయకులు జాగర్లమూడి యలమందరావు, మంగమూరి సురేష్ మరియు నియోజకవర్గ స్థాయిలో నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

### పెద్ద దోర్నాలలో...



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: నిరుపేదలకు అండా కాషాయ జెండా. మద్దలకట్ట గ్రామంలోభారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు, జిల్లా బిజెపి అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసుల ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు బొచ్చు కోటిరెడ్డి, మల్లారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి జెండా ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా బొచ్చు కోటిరెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా అంత్యోదయ విధానంతో ఏకాత్మక మానవతావాదం ఆచరణగా ఆర్థిక, సాంస్కృతిక జాతీయవాదమే సిద్ధాంతంగా సర్వస్పర్శి – సర్వవ్యాపిగా దేశవ్యాప్తంగా నలుమూలల విస్తరించి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా, దేశహితం కోసం పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకి, నాయకులకు, మద్దతుదారులకు ముందుగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజులలో కూడా భారతీయ జనతా పార్టీ బలోపేతం చేయడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీతారామస్వామి దేవాలయంలో శ్రీ సీతారామ కళ్యాణం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం రైలు పేట లోని సీతారామ స్వామి దేవాలయంలో శ్రీ సీతారామ కళ్యాణ మందిర భక్త బృందం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. తాళ్లూరి మల్లికార్జునరావు నాగమణి దంపతులు, మున్సిపల్ హైస్కూల్ వ్యాయామ అధ్యాపకులు కత్తి శ్రీనివాసరావు లక్ష్మి దంపతులు, కత్తి నాగ శ్రావణి కత్తి భరత్ అభయ్ కుమార్ సీతారామస్వామి కళ్యాణం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సందర్భంగా వారు మాట్లాడుతూ విచ్చేసిన భక్తులకు శ్రీరాముని విశిష్టత గురించి వ్యాఖ్యానిస్తూ పదునాలుగు సంవత్సరములు అరణ్యవాసము, రావణ సంహారము తరువాత శ్రీరాముడు సీతాసమేతంగా అయోధ్యలో పట్టాభిషిక్తుడైనాడు. ఈ శుభ సంఘటన కూడా చైత్ర శుద్ధ నవమి నాడే జరిగినదని ప్రజల విశ్వాసము. శ్రీ సీతారాముల కళ్యాణం కూడా ఈరోజునే జరిగింది అని ప్రగాఢ నమ్మకం, విశ్వాసం. అయోధ్య రాజైన దశరథుడు, రాణి కౌసల్యలు జరిపిన పుత్ర కామేష్టి యాగ ఫలితంగా కలిగిన సంతానం శ్రీరాముడు. దశావతారాల్లో శ్రీరామావతారం ఒకటి. శ్రీరాముని జనన సమయంలో అప్పటికే రాక్షసుడైన రావణుడు భగవరాధకులను, మునులను, దేవతలను ముప్పతిప్పలు పెడుతూ లోకాలని అల్లకల్లోలం చేస్తున్నాడు.రావణ సంహారం చేసి ధర్మాన్ని రక్షించాడు. మానవుడు ఎలా ఉండాలి, బంధాలను ఎలా గౌరవించాలి, కాపాడుకోవాలి అని ఆచరించి చూపించాడు శ్రీరామచంద్రుడు అని భక్తులకు గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల చిరంజీవి నాగ విశ్వదీప్ ప్రియాంక దంపతులు, కొత్త ఆంజనేయ ప్రసాద్ లక్ష్మీరాజ్యం దంపతులు, కిరణ్ సంధ్య దంపతులు, యార్లగడ్డ పద్మ, గాదె వెంకటరమణ సువర్చలాదేవి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతదేశంలోని అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించిన భారతీయ జనతా పార్టీ ఘనత. అప్పిశెట్టి ఉదయ్ శంకర్ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు భారతదేశంలోని అతి తక్కువ కాలంలో అత్యంత పెద్ద పార్టీగా ఆవిర్భవించిన పార్టీ భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం గిద్దలూరు పట్టణంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మధ్యన జెండాను ఎగురవేసి మిఠాయిలు పంచుకొని కోలాహలంగా అందరి మధ్యన జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని గిద్దలూరు పట్టణ అధ్యక్షులు ఆపిశెట్టి ఉదయ్ శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ జెవి నారాయణ మాట్లాడుతూ మీడియాతో మాట్లాడుతూ... 1980 ఏప్రిల్ 6 తేదీన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం జరిగిందని రెండు ఎంపీ స్థానాలతో ప్రారంభించిన బిజెపి నేడు అనగా 2019లో 303 స్థానాలతో భారత దేశంలోనే అతి పెద్ద పార్టీగా ఎదిగిందంటూ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, కన్వీనర్ రెడ్డి మల్లా రెడ్డి, కో కన్వీనర్ రాచర్ల కాసులు, కొప్పరపు నాగేశ్వర రావు, మునగనూరి రామకృష్ణ, సంతోష్, జనార్ధన్, జిల్లా ఓబిసి మోర్చ కార్యవర్గ సభ్యులు వీర చక్రం, శివాపురం రవి కుమార్, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ మాట్లాడుతూ దేశములో అనేక ముఖ్య సంస్కరణలు తీసుకువచ్చి దేశ ఆర్థికాభివృద్ధి అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు పొందడంలో భారతీయ జనతా పార్టీ ఎంతో పాటుపడింది అని ప్రతి నాయకుడు గ్రామ స్థాయిలో పార్టీ బలపడడానికి కేంద్ర పథకాలు ప్రజలకు అవగాహన కల్పించి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరడం జరిగింది.

## ఘనంగా నాదెండ్ల మనోహర్ జన్మదిన వేడుకలు



కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని జనసేన కార్యాలయంలో ఆదివారం జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ జన్మదిన సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గం ఇంచార్జి బెల్లంకొండ సాయిబాబు ఆదేశాల మేరకు జిల్లా కార్యదర్శి లంకా నరసింహ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంలో జనసేన పార్టీ 100శాతం స్ట్రైక్ రేటు సాధించడంలో మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక భూమిక పాత్ర ఉందని, పార్టీ నాయకులను ప్రతి సందర్భంలో యోగ క్షేమాలు పలకరించి ముందుకు నడిపిస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కంభం మండల, బి.పేట జనసేన పార్టీ అధ్యక్షులు తాటిశెట్టి ప్రసాద్, ముంతల మధుసూదన్ రెడ్డి, బి.పేట మండల ప్రధాన కార్యదర్శి దమ్ము తిరుపాలు,ఉపాధ్యక్షులు తోట శ్రీను, సంయుక్త కార్యదర్శి మేకల రాజు, కంభం మండల సంయుక్త కార్యదర్శి రంగనాయకులు, విశ్వనాథ రెడ్డి, తీగిరెడ్డి అశోక్ రెడ్డి, బండ్లమూడి బాలిశ్వరరావు, పాలబత్తిని శ్రీనివాస్, ఆకుల రమేష్, పాణ్యం వెంకట్, గ్రంధి శ్రీనివాస్, అంగం నితిన్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## దళిత జాతి ఉద్ధరణకు కృషి చేసిన మహనీయుడు జగ్జీవన్‌రామ్



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: దళిత జాతి ఉద్ధరణకు అహర్నిశలు కృషి కృషిచేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అని రాష్ట్ర జీఎస్టి కమిషనర్ పులిపాక ఆనంద కుమార్ పేర్కొన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 118 జయంతిని పురస్కరించుకుని నియోజకవర్గ కేంద్రం వేమూరులో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసిన నివాళులర్పించారు. అనంతరం గ్రేస్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ షాలెం రాజ్ అధ్యక్షతన జరిగిన సభలో ఆనందకుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని దేశంలో సక్రమంగా అమలు జరిపి దళిత జాతి ఉద్ధరణకు బాబు జగ్జీవన్ కృషి చేశారన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వ్రా సిన రాజ్యాంగం ద్వారానే దేశంలో వెనుకబడిన వర్గాలకు చెందిన నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రిగా చేయగలిగారని గుర్తు చేశారు. దళిత జాతులు కలిసి ఉండాలన్నదే అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ ఆశయమని గుర్తు చేశారు. దళితుడు ఉన్నత విద్య అభ్యసించి ఉన్నత స్థానాల్లో ఉండేందుకు పోటీపడాలని ఆనందకుమార్ సూచించారు. కార్యక్రమంలో దళిత నాయకులు ఈపూరు అనూఫ్, దున్న మీరేస్ బాబు, ఆరుమళ్ల దేవరాజ్,అనిల్,చాగలమర్రి శ్రీకాంత్,వేల్పుల జయప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



## నంది అవార్డు గ్రహీతకు ఘన సత్కారం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దోర్నాలకు చెందిన ధీరజ్ శ్రీకృష్ణ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన సందర్భంగా ఇటీవల హైదరాబాద్‌లో మెగా హెల్పింగ్ ఫౌండేషన్ చైర్మన్ పి.శిరీష రెడ్డి ఆధ్వర్యంలో గుమ్మా పద్మజ యల్లేష్ యాదవ్‌కు నంది అవార్డు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దోర్నాల వైస్సార్సీపీ మండల కన్వీనర్ ఘంటా వెంకట రమణారెడ్డి, మండల వైస్ ఎంపీపీ దర్శనం నాగయ్య, యడవల్లి మాజి సర్పంచ్ వెన్నా రంగారెడ్డి, ఒంటెరు రమణయ్య, సోషల్ మీడియా మండల్ కన్వీనర్ వెన్నా బ్రహ్మానందరెడ్డి, గుమ్మ యల్లేష్ యాదవ్‌ను కలిసి ఘనంగా సత్కరించారు.

## కనులపండువగా శ్రీరామ నవమి వేడుకలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద దోర్నాల రామాలయం వద్ద సీతారాముల కళ్యాణ్త్సవాలలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమణీయం వైభోగం ఆనాడు శ్రీరాముడు రామరాజ్యం తెచ్చాడు. నేడు చంద్రన్న సారధ్యంలో సుపరిపాలన పెద్ద దోర్నాలలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంగరంగ వైభవంగా పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అన్ని గ్రామాలలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆనాడు శ్రీరాముని పాలనే నేటికీ ప్రపంచానికి ఆదర్శం అన్నారు. ఈ కళ్యాణంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏఎంసి చైర్మన్ యారవకు సన్మానం



పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్‌ను టిడిపి నేతలు ఘనంగా సన్మానించారు. ఆదివారం సాయంత్రం పువ్వాడి వెంకటేశ్వర్లు క్యాంపు కార్యాలయంలో టిడిపి పామూరు మండల అధ్యక్షులుతో ఏఎంసీ చైర్మన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు, ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పువ్వాడి రామారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, గోళ్ళ వెంకటేశ్వర్లు(జివిఆర్), ఆరెకొండ హరిప్రసాద్, ధనింకుల రవి, ఆర్‌ఆర్ రఫీ, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామ కళ్యాణ మహోత్సవం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఆర్య వైశ్య కళ్యాణ మండపం వద్ద ఆదివారం నాడు ఘనంగా సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలు జరిగినవి. ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగినవి. ఆలయ అర్చకులు నేలబట్ల శ్రీనివాసరావు, పర్యవేక్షణలో అర్చకులు వి.సుబ్రహ్మణ్యం, వి.నాగ సాయి, కృష్ణ శర్మ తదితరులు ఆధ్వర్యంలో ఈ సీతారాములు కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు వేమా మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఎస్.సత్యనారాయణ, సెక్రెటరీ పి.ఆంజనేయులు, కోశాధికారి వి.చిన వెంకట కృష్ణారావు తదితరులు ఈ వేడుకలను పర్యవేక్షించారు.



## శ్రీరామనవమి వేడుకల్లో భక్తుల కోలాహలం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో శ్రీకోదండరామస్వామి దేవస్థానం నందు వార్షిక కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆదివారం గ్రామంలో గ్రామస్థులు ర్యాలీగా ప్రజాప్రతినిధులకు, నాయకులకు, భక్తులకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ ప్రథమచైర్మన్ కదిరివెంకటనరసయ్య ఫ్లెక్సి పట్టుకుని గ్రామంలో తప్పెట్లు మేళతాళాలు బాణసంచా కాల్చుతూ గ్రామమంతా తిరిగి కోలాహలంగా సందడి చేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, దేవస్థానం కమిటీ నిర్వాహకులు, పరిసర గ్రామాల నుండి వచ్చిన భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బిజెపి ఆవిర్భావదినోత్సవ వేడుకలు




దర్శి, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక గడియారం స్తంభం సెంటర్లో భారతీయ జనతా పార్టీ దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ మాడపాకుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ 18 కోట్ల కార్యకర్తల సభ్యులతో అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అత్యున్నత స్థానానికి ఎదిగిందని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తిండి నారాయణరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కూకట్ల నాగేశ్వరరావు ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, టౌన్ అధ్యక్షులు అమర్ యువ నాయకులు అనిల్, రామాంజనేయులు, వెంకటసుబ్బయ్య, వెంకటరెడ్డి, కాకర్ల నాగసాయి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్


దొనకొండ, మేజర్‌న్యూస్: మండల ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మంగళవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు తెలిపారు. దొనకొండ తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉదయం పదిగంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వినతులు స్వీకరిస్తారని తెలిపారు సమస్యలు ఉన్నవారు నేరుగాడాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని కలసి సమస్యలు వివరించవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి కార్యకర్తల సమావేశం ఉంటుందని సమావేశంలో మండల నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొనాలని కోరారు.

# నాటుసారా నిర్మూలన ప్రచార రథం




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాటుసారా నిర్మూలన కార్యక్రమము నవోదయం 2.0లో భాగంగా మార్కాపురం ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ వారు ప్రచార రధాన్ని ప్రారంభించారు. నాటుసారా అనునది వ్యక్తులపై కాకుండా కుటుంబం పైన, సమాజం పైన తీవ్ర ప్రభావం చూపుతుంది అన్నారు. నాటు సారా తయారు చేయడం వల్ల వచ్చు అనర్ధాల గురించి ప్రచారం ద్వారా నాటు సారా రహిత గ్రామాలుగా ఉండాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలని తదుపరి నాటుసారా తయారు చేయడం అమ్మడం, రవాణా చేయటం నేరమని తెలిపారు.కనుక మార్కాపురం ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల నాటుసారా ప్రభావిత ప్రాంతాలు అయిన పెద్ద మంతనాల, కొర్రప్రోలు, నల్లగుంట్ల, వై. చెర్లోపల్లి గ్రామములలో నాటుసారా నిర్మూలన కోసం ప్రభుత్వం వారు మొదలుపెట్టిన నవోదయం 2.0 కార్యక్రమం గురించి నాటుసారా అనునది ఎలా అశాస్త్రీయ పద్దతిలో తాయారు చేస్తారు, దానివల్ల కలిగే పర్యవసానాల గురించి ప్రచార రథంతో ప్రచారం చేయడం జరిగింది. ప్రజలలో అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్, ఎం.వెంకటరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. సారాయి తయరీ, రవాణా, అమ్మకం, ముడి పదార్ధాల అమ్మకాల గురించి మీకు తెలిసిన సమాచారమును ఈ క్రింది నెంబర్లకు ఫోన్ లేదా వాట్సప్ ద్వారా తెలియ పరిచి నాటుసారాయి మరియు అక్రమ మద్యాన్ని అరికట్టుటకు సహకరించగలరని కోరారు. సమాచారం ఇచ్చినవారి వివరములు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. సమాచారం తెలుపవలసిన ఫోన్ నెంబర్లు 9440902505 తెలియచేయాలన్నారు.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: శ్రీరామనవమి పండుగ పర్వదినం సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో ఊరూరా వాడవాడలా సీతారాముల కళ్యాణ మహోత్స వాలు అంగరంగ వైభవంగా విశేష పూజలను భక్తజనులు నిర్వహించారు.త్రిపురాంతకం మండల కేంద్రంలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో ఊరూరా వాడవాడల్లో శ్రీరామనవమి పండుగ పర్వదినం సందర్భంగా సీతారాముల స్వామి వార్లకు ఆలయాల స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ చేసి ధూపదీప నైవేద్యాలను సమర్పించి విశేష పూజలను చేశారు. త్రిపురాంతకం గ్రామంలో దగ్గుల వారి వీధిలో వేంచేసి ఉన్న కోదండరామస్వామి ఆలయంలో సీతారాముల స్వామివార్ల ఉత్సవమూర్తులను కళ్యాణ పీటలపై కొలువు తీర్చి సుగంధ పరిమళ పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేసి వేద పండితుల మంత్రం చరణలతో మంగళ వాయిద్యాల నడుము విశేష పూజలను చేసి సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా అర్చక స్వాములు కళ్యాణ మహోత్సవాన్ని కనుల పండుగ నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు గ్రామంలోని భక్తజనులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకుని కర్పూర నీరాజనాలను సమర్పించి విశేషం చేసి తీర్థ అన్న ప్రసాదాలను వడపప్పు పానకం నైవేద్యములు పంచిపెట్టారు.

## కేపీహెచ్‌బి కాలనీలో బిజెపి జెండాను ఆవిష్కరించిన డాక్టర్ ఏలూరి

మర్కాపురం, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో రమ్య గ్రౌండ్ వద్ద బీజేపీ నాయకులు శ్రీ.ప్రీతంరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం న అట్టహాసంగా జరిగింది.ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకుడు,ఎస్ ఆర్ సి లేబరటిస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏలూరు రామచంద్రారెడ్డి పాల్గొని బీజేపీ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి రామ చంద్రారెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించే అవకాశం దక్కినందుకు సంతోషంగా ఉందని తెలిపారు.ఇది పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని డాక్టర్ ఏలూరి అన్నారు.ఈ అవకాశం కల్పించిన కేపీహెచ్ బి



బీజేపీ నాయకులు, కార్యకర్తలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు.అలాగే బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు, అభిమానులకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు అని డాక్టర్.ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు.



## నీటి సమస్యలు రాకుండా ట్యాంకర్ల ఏర్పాటు

దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని రుద్ర సముద్రం గ్రామంలో వేసవికాలంలో నీటి సమస్య ఎక్కువగా ఉంటుందని గ్రామ సర్పంచ్ వేగినాటి వెంకట సుబ్బయ్య దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన వారు సంబంధిత అధికారులతో మాట్లాడి మండలంలో ఎక్కడ నీటి కొరత లేకుండా ప్రజలకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లక్ష్మీ ఆదేశాలతో రుద్రసముద్రం గ్రామానికి ఆరు ట్యాంకర్లు ఏర్పాటు చేసి నీరు అందిస్తున్నారు. గ్రామ ప్రజలు సర్పంచ్ వేగినాటి వెంకటసుబ్బయ్య, దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## వేంకటేశ్వరస్వామి సన్నిధిలో పువ్వాడి వెంకటేశ్వర్లు

పామూరు, మేజర్‌న్యూస్: భక్తుల కష్టాలు తొలగించే దేవునిగా వెంకటేశ్వర స్వామి నామంతో ప్రసిద్ధి చెందిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం శ్రీ రామనవమి పండుగ పర్వ దినాన్ని పురస్కరించుకొని నెల్లూరు జిల్లా వరికుంటపాడు వద్ద వెలసి ఉన్న శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో పూజలు నిర్వహించారు. దేవస్థాన అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ నాయకులు పువ్వాడి రామారావు, టిడిపి జిల్లా నాయకులు సయ్యద్ అమీర్ బాబు, గోళ్ళ వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కోదండరామస్వామి దేవస్థానంలో కదిరి కుటుంబసభ్యులు పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో శ్రీకోదండరామస్వామి దేవస్థానం నందు కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరిబాబురావు కుటుంబ సభ్యులు, గన్నవరం మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు,దేవస్థానం కమిటీపెద్దలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం అర్చకులు మాజీఎమ్మెల్యే కదిరి కుటుంబసభ్యులను పలువురిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కదిరి బాబురావు, ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, కె.వి.ప్రకాశరావు, కదిరి పార్ధసారధి, కదిరి కుటుంబసభ్యులు, ఇరగని చలపతిరావు కుటుంబసభ్యులు, పలువురు స్థానికులు పాల్గొన్నారు.